అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 04 జనవరి 2023





డీఈవో సందర్శన

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎంకార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి సందర్శించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగవర్దన్ రెడ్డి, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్ హనుమంతు,జిహెచ్ఎం గుజ్జ, ప్రధానోపాధ్యాయులు టి.సురేందర్ రెడ్డి,సర్వేలు ప్రధానోపాధ్యాయులు ఏ రమేష్, జనగాం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్,డిఆర్పిలు,ఆర్పీలు పాల్గొన్నారు..

జెడ్పి సీఈవో తనిఖీ



నవతెలంగాణ -కట్టంగూర్

కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి మంగళవారం ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా వార్షిక నివేదికలతో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో పోరెల్ల సునీత, ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్, సూపర్ ఇండెండెంట్ చలపతి, పంచాయతీ రాజ్ ఏఈ జమీల్, సిబ్బంది ఉన్నారు

రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయాలి

- విద్యుత్ సంస్కరణ బిల్లు రద్దు చేయాలి
- 26 ట్రాక్టర్ ర్యాలీ, ఏప్రిల్ 5న చలో పార్లమెంట్

నవతెలంగాణ- నల్గొండ

రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఆ పార్టీ నల్గొండ నియోజకవర్గస్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేసిన సందర్భంలో ఇచ్చిన హామీ ప్రకారం రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సంస్కరణల బిల్లును రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 26న నియోజకవర్గ కేంద్రాలలో ట్రాక్టర్ ర్యాలీలు, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పార్లమెంటు ముందు ధర్నాకు జిల్లా నుండి వేలాదిగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి చేస్తున్న కుట్రను ప్రజలు గమనించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నియోజకవర్గస్థాయిలో వేలాది మంది పేదలు ఇండ్లు లేక దరఖాస్తులు పెట్టి ఎదురుచూస్తున్నారని అన్నారు. గతంలో పంపిణీ చేసిన ఇండ్ల స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలను మోసం



చేస్తుందని ఆరోపించారు. వెంటనే అర్హత కలిగిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని, పేదల ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పంపిణీ చేయకపోతే ఫిబ్రవరిలో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని పేదలంతా పెద్ద ఎత్తున పాల్గొనడానికి సన్నద్ధం కావాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభావతి ,నల్గొండ పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ , నన్నూరి వెంకట రమణారెడ్డి, నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,మన్నెం బిక్షం, పట్టణ, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి అద్దంకి నరసింహ, పుల్లెముల శ్రీకర్, కానుగు లింగస్వామి, దండెంపల్లి సరోజ, పోలే సత్యనారాయణ, ఆకిటి లింగమ్మ ,భీమ గాని గణేష్, కోట్ల అశోక్ రెడ్డి, కొండ వెంకన్న, గండమల్ల రాములు, భారతమ్మ, సుల్తాన, అక్రమ్, బొల్లు వసంత కుమార్,గోపాల్ పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రానికి రానున్న రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర

- సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలనే లక్ష్యం తో యాత్ర
- ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తి వేయాలని డిమాండ్

నవతెలంగాణ-సూర్యాపేట

రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ ,ప్రయివేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను చేపట్టింది.ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రారంభమైన యాత్ర నేడు జిల్లా కేంద్రానికి రానున్నది. జిల్లాలో సుమారుగా వివిధ రవాణా రంగాల్లో 7000 మంది కార్మికులు అరకొర వేతనాలతో పని చేస్తున్నారు. ప్రధానంగా ఆటో, టాక్సీ, గూడ్స్ రవాణా,స్కూలు బస్సు లు వంటి వాటిల్లో పని చేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగాలు దొరకని పరిస్థితుల్లో రవాణా రంగంలో స్వయం ఉపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వాలు వారి సమస్యలు పరిష్కరించడం లేదు.అదేవిధంగా వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తుండడంతో ఈ రవాణా రంగంలో బతకడం కష్టంగా మారింది. రవాణా రంగ కార్మికుల పరిస్థితుల్లో మార్పులు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెంచిన ఫైన్ లను తగ్గించాలని అనువైన స్థలాల్లో అడ్డా లను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రవాణా రంగ కార్మికుల సంఘర్షణయాత్రను జరపాలని తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా జీపుయాత్ర మంగళవారం ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డి లో ముగుస్తుంది.7000 మందికి పైగా పని చేస్తున్న రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడం పట్ల కార్మికులు ఆందోళన చేపట్టారు. అదేవిధంగా మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ యాత్ర4న సాయంత్రం 4 గంటలకు సూర్యాపేటలోని కొత్త బస్టాండ్‌కు చేరుతుంది.అక్కడి నుండి ర్యాలీ కొనసాగి పాతబస్టాండ్ సమీపంలో సభ నిర్వహించనున్నారు.ఈ సభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పాల్గొననున్నారు.



రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-చౌటుప్పల్

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని పాలియేటీవ్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. క్యాన్సర్ వ్యాధి రోగులతో మాట్లాడారు. వైద్యం, భోజన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న భోజన వసతి, వైద్య సేవలను డాక్టర్ కాటంరాజు, ఫిజియోథెరపిస్టు రమేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డిప్యూటీ వైద్యాధికారి శ్యామల, సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు, డాక్టర్ పాండురంగం, డాక్టర్ శ్వేతప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్స్ సాగుపై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

నీటివసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గడించాలని తుంగతుర్తి డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించి మాట్లాడారు.నమ్మకమైన నీటి వసతి ఉన్న రైతులు, ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందుసేద్యంతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చన్నారు.ఒకసారి నాటుకుంటే 25 నుండి 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు.నాటిన నాలుగేండ్ల తర్వాత పంటకోత మొదలై ప్రతినెలా పంట దిగుబడి వస్తుందన్నారు.ఎకరంలో సగటున ఎనిమిది నుంచి పదిటన్నుల దిగుబడి వస్తుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ఉద్యాన అధికారులు గానీ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులనుగాని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందా వెంకన్న, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్స్ శశికుమార్, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం, సుధాకర్ డ్రిప్ కంపెనీ ప్రతినిధులు నవీన్‌రెడ్డి, మోహన్, రైతులు రామచంద్రయ్య, సోమన్న, యాదగిరి, పాల్గొన్నారు.

లింగంగౌడ్‌కు సావిత్రిబాయిఫూలే అవార్డు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతి ఏడాది వివిధ సామాజిక రంగాల్లో కృషి చేసినందుకు సావిత్రిబాయి ఫూలే జయంతి రోజున ప్రదానం చేసే అవార్డును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌కు,మహిళా సంఘం నాయకురాలు జయమ్మకు రవీంద్ర భారతిలో అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత లింగంగౌడ్ మాట్లాడుతూ 20 ఏండ్లుగా అణగారిన వర్గాల సంక్షేమం కోసం, సమాజ సమగ్రాభివృద్ధి,సాధికారత కోసం,నిర్విరామంగా,నిస్వార్థంగా సేవలందిస్తున్న నాకు సాయిబాయిఫూలే రాష్ట్ర స్థాయి పురస్కారం-2023 అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం జాతీయఅధ్యక్షుడు జాజులశ్రీనివాస్‌గౌడ్,బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభరణంకృష్ణమోహన్ రావు, మనిమంజరి, జయమ్మ,విక్రమ్, గౌతమి, భాస్కర్,కవిత, ఇంద్ర,స్వర్ణ, సమంతాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్మలపద్మకు సావిత్రిబాయిఫూలే అవార్డు



పెద్దవూర: భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిఫూలే 192 వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు నిమ్మల పద్మ ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత,నైపుణ్యాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకున్నందుకు బీసీ కమిషన్ చైర్మెన్ వకులాభారణం కృష్ణమోహన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, సావిత్రిబాయిఫూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ మనిమంజరి పద్మను ఘనంగా సన్మానించారు.

ఫ్రీజింగ్ ఎత్తివేసి గొర్రెలను పంపిణీచేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

గొర్రెల పెంపకందారుల అకౌంట్లను ఫ్రీజింగ్ ఎత్తివేసి గొర్రెలను పంపిణీచేయాలని కోరుతూ తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా ఆధ్వర్యంలో మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గొర్రెల పెంపకందారుల అకౌంట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫ్రీజింగ్ చేసినట్టు తెలిపారు. దీంతో పెంపకందారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొంతమంది రైతులు వద్ద, పత్తి అమ్మగా వచ్చిన డబ్బులు అకౌంట్లలో పడడంతో అట్టి డబ్బులు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అకౌంట్లను ఫ్రీజింగ్ నుండి ఎత్తివేసి రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలకార్యదర్శి కొండె శ్రీశైలం, నాయకులు నల్ల పర్వతాలు, గడగోటి జంగయ్య, అరిగె బీరప్ప, గంజి పాండు, కడగంచి చరమందరాజు, బోయిని నర్సింహా, గుణమోని అయిలయ్య, ఏనుగుల యాదయ్య, మంటిపల్లి అయిలయ్య, ఈడ్దుల హరిప్రసాద్ పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుచేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంతంలోని మోటకొండూర్, వర్టూర్, దిలావర్పూర్, ఇక్కుర్తి, మాటూరు దర్శిగానిపల్లి, తేర్యాల గ్రామాలు, మోత్కురు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంతంలోని కాటేపల్లి, చాడ, ముత్తిరెడ్డిగూడెం, కొండాపూర్, నాంచారిపేట, చందాపల్లి, తిమ్మాపురం, చామాపూర్ గ్రామాలకు కలుపుతూ మోటకొండూర్ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మంత్రి ని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోటకొండూర్, రాజాపేట, తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాలు కలుపుతూ 1985లో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ని ఏర్పాటు చేశారు. ఇందులో 1997లో మోటకొండూర్ సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 2016లో మండల విభజనలో భాగంగా మోటకొండూర్



నూతన మండలంగా ఏర్పాటైందన్నారు. ప్రస్తుతం మండలంలో 18 గ్రామాలు ఉండగా, ఇందులో 8 గ్రామాలు ఆలేరు మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్నట్లు వివరించారు. దీనికి మంత్రి స్పందించి ఏర్పాట్లు చేస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన మోటకొండూర్ మండలంలో మరో నూతనంగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు కావడంతో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలతోపాటు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే నాయకులు కీలక పదవులు దక్కనున్నాయి.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తొలిమెట్టు

- జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి

నవ తెలంగాణ- నల్లగొండ

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.నల్గొండ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని చిన్నవెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన తొలి మెట్టు నల్గొండ మండల స్థాయి లిబోధనాభ్యసన సామగ్రి మేళాను ఆయన మంగళవారం సందర్శించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించి వాటి ఉపయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని 26 మండలాలలో మంగళవారం టీచింగ్ ,లెర్నింగ్ మెటీరియల్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ్మా, మండల ఎఫ్.ఎల్.ఎన్. నోడల్ అధికారి ఉమామహేశ్వర చారి, రాష్ట్ర పరిశీలకులు మంగారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, చామల చంద్రశేఖర్, జయరాములు, ప్రమీలారాణి, లింగయ్య, ధర్మానాయక్, నిర్మల్ రెడ్డి, పరుశురామ్నులు, పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డివిఎస్ ఫణికుమార్, తరాల పరమేశ్ యాదవ్, నల్లగొండ మండల అధ్యక్ష, ప్రధాన



కార్యదర్శులు వనం లక్ష్మీపతి, బత్తుల భాస్కర్, అర్బన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరమళ్ళ శ్రీనివాస్ గౌడ్, కడారి కృష్ణ యాదవ్, యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సైదులు, రవీందర్, ‌ తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి : డీఈవో

మిర్యాలగూడ : టీఎల్ఎం ముగింపు సందర్భంగా జిల్లా విద్యాధికారి భిక్షపతి మంగళవారం సందర్శించారు.ఉపాధ్యాయుల వినూత్న ఆలోచనల ద్వారా ఆవిష్కరించబడిన బోధన అభ్యసన సామగ్రిలను అన్ని పాఠశాలల్లో పాఠ్యాంశాల ఆధారంగా వినియోగించి గుణాత్మక విద్య అందించే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు.అనంతరం 20 ఉత్తమ ప్రదర్శనలను గుర్తించి 20 మంది ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూములను పరిశీలించిన జేసీ

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని తిమ్మాపురం పరిధిలోని అటవీ భూములను మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు.190 సర్వే నెంబర్‌లో సుమారు 1200 ఎకరాల అటవీభూమి ఉందన్నారు.ఇందులో చాలా వరకు పవర్ ప్లాంట్ నిర్మాణంలో పోయిందన్నారు.కాగా కొందరు రైతులు ఎంతో కాలంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమకు హక్కులు కల్పించాలని కోరుతున్నారన్నారు.ఈ విషయాన్ని ఇటీవల పవర్ ప్లాంట్ పరిశీలనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి కొందరు ప్రజాప్రతినిధులు తీసుకెళ్లారన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను



ఆ భూములను పరిశీలించానన్నారు.అనంతరం రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, ఆర్ఐ సతీష్ పాల్గొన్నారు.

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్‌కు జాతీయ అవార్డు రావడాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు ఎన్విటీని ఆర్డీఓ గోపిరామ్,డీఎఓ అరుణ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో చేసిన సేవా కార్యక్రమాలు,క్రీడాకారులకు, కళాకారులకు, ఎప్పుడు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీటీ అయ్యూబ్, సిబ్బంది సిరాజ్, సునీత, శ్రీధర్ , మహేష్,జావిద్, రఫీ, ఆదాన్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

- దోబీ గార్డ్‌కు కావలసిన నిధులు సమకూరుస్తాం
- మున్సిపల్ కమిషనర్ కె వి.రమణాచారి

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి.రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించారు. పాతబస్తీలోని మోతి కుంట వద్ద ఉన్న ధోబి గార్డును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో నిర్మిస్తున్న ధోబి గార్డ్ పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలిన పనుల కోసం ఇంకా 20 లక్షల రూపాయల అవసరం ఉందని అందుకోసం సిడిఎంఆర్ కు లేఖ రాసినట్లు వివరించారు. అనంతరం కొండ చెలిమ బావి పరిశీలించిన కమిషనర్ బావి చుట్టూ టైల్స్, ప్లాట్ ఫామ్, నేమ్ బోర్డ్ ఏర్పాటు చేసి జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మించనున్న ఫ్లై ఓవర్ పనులను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న భవనాలను తొలగించాలని యజమానులకు విజ్ఞప్తి చేశారు. 45 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మించనున్న ఫ్లైఓవర్ రెండు సంవత్సరాల లోగా పట్టణ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఫ్లై ఓవర్ పనులతో పాటు సర్వీస్ రోడ్లను కూడా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నాగిరెడ్డి, డిఈ అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, జె పి ఓ ఖాదర్, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నరసింహ, డిఈ బషీర్, ఏఈ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి:ఎమ్మెల్యే

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం మనఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా రాంపురం,మునావత్ తండా గ్రామ పంచాయతీలలో రూ.40లక్షలతో నిర్మించిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నెం 535 ప్రభుత్వ భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,పీఏసీఎస్‌చైర్మెన్ వై.వల్లపరెడ్డి,తహసీల్దార్ ఆంజనేయులు,సర్పంచులు నేనావత్ శివాజీ నాయక్,మునావత్ సింధు రమేష్‌నాయక్, ఎడమ



వెంకటయ్య,శీలం శేఖర్‌రెడ్డి, కల్వూరి శ్రీనివాస్‌రెడ్డి,కడారి శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఎ.నర్సింహ,పరమేష్‌యాదవ్, టి.పర్వత్‌రెడ్డి, యర్ర యాదగిరి, బోయ సుధాకర్‌రెడ్డి, ఆర్.చందు నాయక్,రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ -నకిరేకల్

సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురికి లబ్దిదారులకు నూతన పెన్షన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు వస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.

టీఎల్ఎం మేళాలో పాల్గొన్న చిరుమర్తి

తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు సమాజనిర్మాణంలోనూ ఉపాధ్యాయులది కీలక పాత్ర అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన టి.ఎల్.ఎమ్ మేళాను ప్రారంభించారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అభివృద్ధి తోనే బిఆర్ఎస్ చేరికలు

నకిరేకల్ నియోజకవర్గంలోని కేతపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారిలో మారం మీనా రెడ్డి, దుదిపాల సాగర్ రెడ్డి వంగూరి యేసు, అరుణ్ కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



ఐద్వా 13వ జాతీయ మహాసభలకు సైదమ్మ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

కేరళ రాష్ట్రంలోని తిరువనతపురం పట్టణంలో ఈ నెల 6నుండి 9వ తేది వరకు జరిగే ఐద్వా జాతీయ మహాసభలకు ప్రతినిధిగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ మహాసభలకు మహిళా సంఘము జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకరత్ హాజరై ప్రారంభా ఉపన్యాసం ఇస్తారన్నారు.దేశవ్యాప్తంగా మహిళలు ఎదురుకొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలు రూపొందిస్తామన్నారు.జాతీయ మహాసభలకు తనను ఎంపిక చేసిన ఐద్వారాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.



కేసీఆర్‌కు కలిసిన లీలాధర్‌మణికంఠనాయక్

నవతెలంగాణ-మఠంపల్లి

తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మంగళవారం మండలానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు లీలాధర్‌మణికంఠనాయక్ కలిశారు.కేసీఆర్‌కు నూతన సంవత్సరశు భాకాంక్షలు తెలిపారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



గ్యాస్ సిలిండర్ పేలి ఇండ్లు దగ్ధం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు చీమలగడ్డ జంగాల కాలనీలో నివాసం ఉంటున్న పర్వతం నాగరాజు శంకరమ్మ ఇంటిలో గ్యాస్ లీకేజీ కారణంగా మంటలు అంటుకొని ఇల్లు దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకేజీ తో మంటలు అంటుకొని గుడిసెతోపాటు వంట సామాగ్రి, బట్టలు, రెండు లక్షల నగదు దగ్ధమైనట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, టిడిపి నియోజకవర్గ కోకన్వీనర్ యాతాకుల అంజయ్య సందర్శించి బాధితులను పరామర్శించారు. వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వాడపల్లి ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-దామరచర్ల

ఉత్తమస్టేషన్‌గా వాడపల్లి పోలీస్‌స్టేషన్ ఎంపికైన సందర్భంగా ఎస్సై రవికుమార్‌ను పోలీస్‌స్టేషన్ ఆవరణలో ముగ్గు మిల్లుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో వంకాయల సైదయ్య ,రాచయ్య కోటిరెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, నాగే శ్వర్‌రావు, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.





కార్మికుల సంక్షేమానికి యూనియన్ కృషి

• క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ యూనియన్ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి అన్నారు.మంగళవారం స్థానికంగా బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.కార్మికులకు సీఐటీయూ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీఎంనాయుడు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, డైమండ్ శ్రీను, పెయింటింగ్ అధ్యక్షులు మందరాజు, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నాగులుమేరా, కార్యదర్శి ఎస్పీ సైదులునాయక్, ఉపాధ్యక్షులు వలపట్ల సురేందర్, కురుమేది సోములు, ప్రసాద్, ఎస్‌కె.నజీర్, గౌస్, బుజ్జిబాబు, అంకెపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3న బాలిక అక్షరాస్యత దినోత్సవం టీచర్స్ డేగా ప్రకటించాలి

• ఐద్వా జిల్లాప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండ

జనవరి 3న బాలిక అక్షరాస్యత దినోత్సవం టీచర్స్‌డేగా ప్రకటించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే



జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మంగళవారం దొడ్డి కొమరయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ మూడువేల ఏండ్లుగా శూద్రులకు, మహిళలకు చదువును నిషేధించిన మనుస్మృతిని ఛేదించిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, దండంపల్లి సరోజ, జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి, బొల్లేపల్లి మంజుల, ఎండి సుల్తానా, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

ఆధునిక భారతదేశ నికి సామాజిక విప్లవ మాతృమూర్తిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జీవితం స్పూర్తిదాయకం మని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కర్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు.మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య భవన్లో నిర్వహించిన జయంతి జరిగిందీ. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పాలడుగు నాగార్జున మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కంటే ముందు దేశంలో మనుస్మార్తి నిషేధాజ్ఞల వల్ల చదువుకి మెజారిటీ ప్రజలు దూరం కావడం వల్ల దేశం వెనకబడిందన్నారు. దేశంలో నేటికీ 64శాతం మాత్రమే అక్షరాస్యత ఉందన్నారు. నాడు పూలే దంపతులు శూద్రులకి మహిళలకు అస్పృశ్యులకి చదువు నేర్పి ఉండకపోతే ఈరోజు



ఈ దేశంలో మెజారిటీ ప్రజలకు ఏ హక్కులు ఉండేవి కావన్నారు . అవిద్య అందరికి అందకుండా కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యావిధానం తెచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బండ శ్రీశైలం బి రెడ్డి సీతారాంరెడ్డి మన్యం బిక్షం గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న నల్పరాజు సైదులు కోట్ల అశోక్ రెడ్డి గండమల్ల రాములు బొల్లు వసంత కుమార్ కట్ట అంజయ్య కొత్త అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రానికి చెందిన కామిశెట్టి వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు.మంగళవారం జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి వెంకటయ్య కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య పిల్లల చదువులకు ఆదుకుంటానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె.అబ్బాస్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ నక్క చంద్రశేఖర్, కామిశెట్టి పాండు, ఈదశేఖర్, సంగెం గణేష్, కామిశెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు' రెండో విడతను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఈ నెల 18 నుండి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు అన్నారు. కంటి వెలుగు ద్వార ప్రతి గ్రామం లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖ ఉన్నత తాధికరులతో కలిసి హైద్రాబాద్ నుండి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ,శాసన సభ్యులు,శాసన మండలి సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 18న ప్రారంభించే కంటి వెలుగు రెండో విడత కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. నల్లగొండ కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 18 నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖ మంత్రికి వివరించారు. జిల్లాలో 74 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు,రిజర్వ్ లో 4 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 12 లోగా జిల్లా మంత్రి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సన్నాహక సమావేశం,మండల,మున్సిపల్ స్థాయి లో సమావేశం లు నిర్వహించి, కంటి వెలుగు క్యాంప్ లు నిర్వహించే లొకేషన్ నిర్ణయించి కార్యక్రమం విజయవంతానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి,నల్గొండ నియోజక వర్గ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ నాయక్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా,మున్సిపల్ చైర్మన్ యం సైది రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు,ఉప వైద్య అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వాల్ క్యాలండర్, స్టిక్కర్ క్యాలండర్ లను మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరు ఆవరణలో ప్రధానోపాధ్యాయులు యడ్ల భిక్షం, ఆ సంఘం జిల్లా కార్యదర్శి రామలింగయ్య, మండల అధ్యక్షులు గురజాల ధనయ్య ప్రధాన కార్యదర్శి నాంపల్లి సైదులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పాఠశాల విద్య సంబంధ సమాచారం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులకు సావిత్రి భా పూలే జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీపతి యాదయ్య, నారిమల్ల ప్రభావతి, ఉపాధ్యాయులు ముదుసు నాగరాజు యాదవ్,కుర్రెడ్డి సుధాకర్, నరేష్, పిల్లి యాదగిరి, హిమామ్, నాగశ్రీ, కే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర శ్లాఘనీయం

నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థులలో దాగున్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర శ్లాఘనీయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.తరగతి గదిలో పాఠాలు బోధించడంతో పాటు, సమాజ నిర్మాణంలోనూ ఉపాధ్యాయులది కీలకపాత్ర అన్నారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించడం జరుగుతుందన్నారు.అనంతరం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిఫూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లినర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ఎంఈఓ మాతృనాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, రైతుబంధు మండలఅధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,కౌన్సిలర్ దేవేందర్‌నాయక్,మండలంలోని కాంప్లెక్స్ స్కూల్ హెడ్మాస్టర్లు ,ఉపాధ్యాయులు .తదితరులు పాల్గొన్నారు.

కృత్యాధార బోధనకు బోధనోపకరణాలను విరివిగా వినియోగించాలి

• మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కృత్యాధార బోధనకు బోధనోపకరణాలను విరివిగా వినియోగించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.మంగళవారం మండలస్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మనఊరు-మనబడి పథకం కింద రూ.7300 కోట్లతో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా ఆంగ్లమాధ్యంలోనే విద్యను బోధించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వృత్తి నైపుణ్యాలు పెంపొందే విధంగా ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు పాఠ్యప్రణాళిక ఆధారంగా పాఠ్యాంశాలను బోధనోపకరణాల ఆధారంగా బోధించాలని బోధనోపకరణాల వినియోగంలో అందరికీ సామూహిక అవగాహన కలుగుటకు ఈ మేళా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ద్వారా ప్రదర్శించబడిన ఉపకరణాలను చూసి అందరికీ జ్ఞాపికలు అందించుటకు 50 వేల రూపాయలు బహుమానంగా ప్రకటించారు.అంతకుముందు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళ హనుమంతరెడ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధుసమితి మండలఅధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, ఎంపీడీవో జ్యోతిలక్ష్మీ జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య, మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సాంబశివరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోలా శ్రీనివాస్, కొత్త రాఘవేంద్రప్రసాద్, మూడు తిరుపతి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, రిసోర్స్‌పర్సన్ బాలు, వెంకటరెడ్డి, నాయిని వెంకటయ్య, కుర్ర కృష్ణ కాంత్, ఓగ్గు జానయ్య తదితరులు పాల్గొన్నారు.



పండుగలా బోధనోపకారణాల ఎగ్జిబిషన్ మేళా..!

నవతెలంగాణ-పెద్దవూర

మండలకేంద్రంలో మంగళవారం బోధనోపకరణాల ఎగ్జిబిషన్ మేళాను పండుగ వాతావరణంలో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టీఎల్ఎం మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెద్దవూర మండలకేంద్రం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల మేళాను ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు,సర్పంచ్ నడ్డి లింగయ్య లు ప్రారంభించారు.60 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సైన్స్, గణిత, ఇంగ్లీష్, ఎన్విరాన్‌మెంట్ సైన్స్,తెలుగు,పై రూపొందించిన 250 అంశాలకు చెందిన ప్రయోగాలను ,పాఠ్యాంశాల అంశాలను ప్రదర్శించారు.ఈ మేళాలో సుదర్శన్,నరేందర్,జార్జి,నర్సింహ, శేషు, దుర్గాప్రసాద్, హిమవంతరెడ్డి, దేవేందర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహ రించారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బోధనోపకరణాలతో విద్యాభ్యాసం సులభతరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, అభ్యసన సామర్థ్యాల పెంపునకు మేళాలు దోహదపడు తాయన్నారు.ఎంఈఓ బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠనాసక్తిని పెంచేలా టీచర్లు కృషిచేయాలన్నారు.చదవడం, రాయడం, ఆర్థమెటిక్ అంశాల్లో తీర్చిదిద్దాలన్నారు.గుణాత్మక బోధనతో మంచిసమాజాన్ని నిర్మించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి మానసికంగా ఎదగడానికి విద్యాభివృద్ధి ప్రధానకారణం



నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థి మానసికంగా ఉన్నతంగా ఎదగడానికి, విద్యాభివృద్ధికి ప్రధాన కారణమని, వివిధ అంశాలలో విద్యార్థి సామర్థ్యాలు మెరుగుపరచడానికి టీఎల్ఎం కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. మంగళవారం విద్యాశాఖ రాష్ట్రస్థాయి అధికారుల ఆదేశానుసారం మండల స్థాయిలో మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ , ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి కొండకింది అంజి రెడ్డి ఆధ్వర్యంలో టీఎల్ఎం మేళాను మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సృజనాత్మకంగా, వినూత్నంగా ఆలోచించి తయారు చేసుకుని ,రాసుకున్న లెసన్ ప్లాన్ కు అనుగుణంగా తరగతి గదిని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.ఈ మేళా లో మొత్తం 34 పాఠశాలలు స్టాళ్లను ఏర్పాటు చేయగా, 440 టీఎల్ఎమ్ లు వచ్చాయి. ఇందులో వివిధ అంశాలలో ఐదు ఉత్తమ టిఎల్ఎంలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి , మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకటేశం , బొడ్డు నాగరాజు , మునుగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.యాదయ్య, ఆర్గనైజేషన్ సభ్యులు సతీష్,నర్సింహ, యూసుఫ్ పాషా, భాస్కర్, రామేశ్వర్ ,నర్సింహ దుర్గయ్య, లింగయ్య నటరాజ్, వెంకటరెడ్డి , విజయ ప్రసాద్, నజరుద్దీన్, శంకర్ రెడ్డి సాదిక్ పాషాలు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి

పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్, డైరీలను నాంపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీపీ ఏడు శ్వేతారవీందర్‌రెడ్డి,జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుర్వారావు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నంద్యాల రఘువర్ధన్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ, కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ సంజీవరావు, మండల నోడల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, టీపీఎస్‌యూ మండల అధ్యక్షుడు పల్లపు సైదయ్య,తహసీల్దార్ చిలుకూరి లాల్‌బహదూర్,ఎంపీడీఓ శేషుకుమార్, టీటీయూ మండల అధ్యక్షుడు బిరుదోజు దామోదరాచారి, పెద్దాపురం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఉషాలత, నాంపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, స్వరూప, అలివేలు, జ్ఞానేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

మండలంలోని వాడపల్లి వద్ద కృష్ణా గోదావరి పవర్ ప్లాంట్ , రసాయనక పరిశ్రమల ఏర్పాటు కోసం ఈనెల 5న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని కోరుతూ జేసీ భాస్కర్‌రావుకు మంగళవారం డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ యజమాన్యం కుట్రపూరితంగా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయవలసిన ప్రజాభిప్రాయ సేకరణను గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేయడం దారుణమన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు గాజుల శ్రీనివాస్, వాడపల్లి మాజీ సర్పంచ్ ఎల్‌వీ సత్యనారాయణ, దేవళ్లసుబ్బయ్య, బత్తుల శ్రీనివాస్, చెన్నయ్య దుర్గాప్రసాద్, భిక్షమాచారి పాల్గొన్నారు.





గిరిజన విద్యార్థులుగా పుట్టడం పాపమా...అధికారుల నిర్లక్ష్యమా...

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దామరచర్ల బాలుర గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వ భూమి ఉన్న ప్రాంతంలో దామరచర్ల రెండో స్థానంలో ఉన్నా కూడా స్థానిక రెవిన్యూ అధికారులు గిరిజన బాలుర గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటున్నా పట్టినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, నాయకులు ఉపేందర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లూయిస్ బ్రెయిలి జయంతి


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అందుల అక్షర ప్రదాత డాక్టర్ లూయిస్ బ్రెయిల్ 214 వ జయంతి సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ పిడి సుభద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అంద వికలాంగులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సేవా కార్యక్రమాలు చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు.మంగళవారం మిర్యాలగూడలో వెంకటేశ్వర ట్రేడర్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథం అలవర్చుకొని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.అభాగ్యులకు సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు.సేవలోనే ఎంతో సంతృప్తి ఉంటుందని బీఎంనాయుడు అనేక సేవా కార్యక్రమాలు పాలుపంచుకుంటున్నాడని కొనియాడారు.భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,ముక్కపాటి వెంకటేశ్వరరావు, డైమండ్ శ్రీనివాస్, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవులు,కేవీపీఎస్ జిల్లా నాయకులు కోడిరెక్క మల్లయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు,కార్యదర్శి ఎస్పీ నాయక్, కోశాధికారి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-మోతె

హైదరాబాదులో ఒక వైద్యశాలలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చుఅశోక్, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



'నవతెలంగాణ' కథనానికి స్పందన

తండాలో తిరుగుతున్న మిషన్ భగీరథ అధికారులు

నవతెలంగాణ-చివ్వెంల

'నవతెలంగాణ' దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన మిషన్ భగీరథ నీళ్ల ఏవి..? కథనానికి మంగళవారం సంబంధిత అధికారులు స్పందించారు. మండలంలోని పాచ్య నాయక్‌తండాలో స్థానిక తండావాసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



పీహెచ్‌సీల్లో బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులుగా డాక్టర్ పి.నాగిని, డాక్టర్ సౌమ్యశ్రీలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ వై. సీతామాలక్ష్మీ బాధ్యతలు స్వీకరించారు. గత నెల చివరి వారంలో జరిగిన నియామకాల్లో భాగంగా వారు ఈ ప్రాథమిక కేంద్రాల్లో వైద్యాధికారులుగా నియామకాలు పొందామన్నారు. గతంలో నేరేడుచర్లలో వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ ఏ.నాగయ్య, పెంచికల్‌దిన్న వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ హరికిషన్ బదిలీపై రంగారెడ్డి జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజలంతా ప్రభుత్వాస్పత్రిలోని సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు.





సావిత్రిబాయిఫూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి

నవతెలంగాణ-సూర్యాపేట

తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయిఫూలే ఎందరో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన మహనీయురాలని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.మహాత్మా జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయిఫూలే 192 వ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లే ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయిఫూలే నాడు అక్షరజ్ఞానం లేని సమాజంలో మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారిలో చైతన్యము నింపిందన్నారు.నేటి మహిళలు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఆమె ఆశయాలను సాధించడమే మనం ఆమెకు అందించే ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్లే, బీఆర్ఎస్ ఆత్మకూర్ఎస్ మండలఅధ్యక్షుడు తూడి నర్సింహారావు, కోఆప్షన్ సభ్యులు రియాజ్, అడ్వకేట్ ఏడిండ్ల అశోక్,నీలకంఠ చలమంద, ధైదవెంకన్న, బత్తుల రమేశ్, సారగండ్ల వెంకటమ్మ, దండు రేణుక, నిర్మల, రేణుక, నారబోయిన వెంకట్, కట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టు హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టుల పాత్ర ఆమోఘమైనదన్నారు.త్వరలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరి స్తానన్నారు.జర్నలిస్టులు చిరకాల కోరిక అయిన ఇండ్లు, స్థలాలసాధనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు అంజన్‌గౌడ్, ఉపాధ్యక్షులు పడిశాల రఘు, కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, హరికిషన్, డైరెక్టర్స్ మల్లికార్జునరావు, సోమపంగు గణేశ్, వెన్నబోయిన పూర్ణచంద్రరావు, అక్కిరాజు సంపత్, పిడమర్తి గాంధీ, గోపాలకృష్ణ, లక్ష్మణ్,వాసు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిఫూలే స్ఫూర్తితో మహిళలు ఉద్యమించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేటి మహిళలు చైతన్యవంతులై నేటి మహిళలపై జరుగుతున్న వివక్ష దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా స్థానిక ఎంవీఎన్ భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, ఎలుగూరి గోవిందు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి,చిన్నపంగి నరసయ్య,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు, సిఐటియు టౌన్ కన్వీనర్ మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉచితంగా విద్యను అందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కోదాడ ప్రాంతానికి చెందిన దళిత విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా మా స్కూల్‌లో సీటు వచ్చిందని మాయ మాటలు చెప్పి విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చిన స్కూలుకు వెళ్లకుండా ఆపిన సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం ఉచితంగా వసతి కల్పించి విద్యను అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోటగోపి డిమాండ్ చేశారు.మంగళవారం బెస్ట్ అవైలబుల్ సీటు పొంది మోసపోయిన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత విద్యార్థులకు సూర్యాపేట లోని నవోదయ పాఠశాలలో సీటు వస్తే ముందే అడ్మిషన్లు చేసుకొని విద్యార్థులను జాయిన్ కాకుండా సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం అడ్డుకోవడం సరికాదన్నారు.అంతా అయ్యాక సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు నోటీసులు పంపించాక మీరు నవోదయ స్కూల్ వెళ్లి జాయిన్ అవ్వాలని చెప్పి, విద్యార్థులు వెళ్లే లోపు సమయం గడిచిపోయిందని పేర్కొన్నారు సైదా కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం వ్యవహరించిన తీరుమూలంగానే మంగళవారం విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. కావున సైదే కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం నష్టపోయిన విద్యార్థులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచితంగా వసతికల్పించి పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీబీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు నరేష్, సురేష్, వెంకన్న, వీరస్వామి, స్వాతి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



జోరుగా ఇసుక అక్రమ వ్యాపారం

- పట్టించుకునే నాథుడే కరువు

నవతెలంగాణ-మోతె

ఖమ్మం-సూర్యాపేట సరిహద్దు గ్రామాలైన ఉర్లుగొండ,నర్సాపురం గ్రామాల మధ్య పాలేరు వాగులో ఇసుక అక్రమ వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా విరజిల్లుతున్నా పట్టించుకునే నాథుడే లేడని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.రూ.కోట్లతో ఆనాటి తెలుగుదేశంలో గ్రామాల మధ్య నిర్మించిన వంతెన ప్రమాద హెచ్చరికలు మోగిస్తున్న అక్రమ ఇసుక వ్యాపారం అధికారులు ఆపలేకపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పడవలతో నీళ్ళల్లో మునిగి ఇసుక సేకరిస్తుంటే చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.అయినా పోలీసులు, రెవెన్యూ,మైనింగ్ అధికారులు నిద్రమత్తులో జోగుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.ఇసుక వ్యాపారులు ఖమ్మం, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లో మోతె మండలంలో ఇసుకను విక్రయిస్తున్నారు.ట్రాక్టర్‌కు రూ.6 వేల నుండి రూ.7 వేల వరకు కూడబెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.వంతెన సమీపంలో ఇసుకతోవడం వల్ల ప్రమాదం పొంచి ఉందని ప్రజల ఆరోపిస్తున్నారు.గతంలో జిల్లా అధికారులు నల్లగొండలో ఉన్న సమీపంలో సూర్యాపేట జిల్లా ఉన్నా పరిస్థితిలో మార్పు లేదని ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక వ్యాపారానికి అడ్డు కట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సంఘర్షణయాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు, తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు లు అన్నారు.రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తి వేయాలని కోరుతూ ఈ నెల 3 నుండి జనవరి 11 వరకు జరిగే రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర పోస్టర్‌ను మంగళవారం స్థానిక కార్యాలయంలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 3 నుండి ఖమ్మంలో ప్రారంభమయ్యే రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర జనవరి11న సంగారెడ్డిలో ముగింపుసభ ఉంటుందన్నారు.రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది పైగా కార్మికులు ఉన్నతమైన చదువులు చదువుకొని పొట్ట కూటి కోసం ఆటో ట్యాక్సీ, గూడ్స్‌వాణా, స్కూల్ బస్‌లు వంటి వాటిల్లో పనిచేస్తున్నారని వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. అంతే కాకుండా వేధింపులకు గురై అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రవాణా రంగం లో పని చేసే కొంత మంది రోజుల తరబడి ఇంటి మొఖం చూడని పరిస్థితి ఉందన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలని, కోరుతూ జరుగుతున్నా రవాణా రంగకార్మిక సంక్షేమ యాత్ర నాల్గో తేధి సాయంత్రం 4 గంటలకు సూర్యాపేట కొత్త 4బస్టాండ్ కు చేరుతుందని తెలిపారు. అనంతరం ర్యాలీ కొనసాగి పాత బస్టండ్ సమీపంలో సభ ఉంటుందని చెప్పారు.ఈ సభలో ఎస్ వీరయ్య శ్రీకాంత్ పాల్గొంటారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా కన్వీనర్ యాకలక్ష్మీ, ఎం.సుందరయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



విచారణ చేపట్టిన డీఎస్పీ



నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలో తెలంగాణ గిరిజన బాలికల కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాలికపై ఆదివారంరాత్రి లైంగిక దాడి జరిగిన సంఘటనను అధికారులు మంగళవారం కళాశాలకు చేరుకుని విచారణ చేపట్టారు.ఈ మేరకు ఆర్సీఓ లక్ష్మయ్యతో పాటు డీఎస్పీ నాగభూషణం పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులను జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు.ఈ మేరకు ఆర్సీఓ లక్ష్మయ్య ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినులను ప్రత్యేకంగా విచారించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన విషయంపై పూర్తిగా తాను విచారణ చేపట్టానని నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. పాఠశాలలో అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, త్వరలో వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు.అనంతరం డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ లైంగిక దాడి జరిగిన విషయంపై పూర్తిగా విచారణ చేపట్టామని,దాడికి పాల్పడిన నిందితునిపై ఎస్సీ అట్రాసిటీ కేసుతో పాటు ఫోక్సో కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఈ మేరకు విద్యార్థులకు షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువలతో పాటు చదువు యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ రాంప్రసాద్, ఎస్సై డానియల్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మహిమూద్‌అలీ, ప్రిన్సిపాల్ దుర్గాభవానితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-నూతనకల్

నేడు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగే కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.



మన ఊరు-మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

- డీఈవో అశోక్

నవతెలంగాణ-నేరేడుచర్ల

మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లూరు, దాసారం ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. మండలంలోని దాచారం కల్లూరు పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పనులు చేపట్టాలన్నారు.విద్యార్థుల మూత్రశాలలు మరియు త్రాగునీటి ట్యాంకులో నిర్మాణాన్ని పరిశీలించారు.పాఠశాలలో చదివే విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. కల్లూరు పాఠశాలలో జరుగుతున్న పనులపై స్థానిక సర్పంచ్ పల్లె పంగ నాగరాజు తో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఛత్రు నాయక్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ మండల నోడల్ ఆఫీసర్ సైదా నాయక్ ప్రధానోపాధ్యాయులు బి. వెంకట నరసయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

- మృతదేహాన్ని పోలీస్‌స్టేషన్ ముందు ఉంచి ధర్నా

నవతెలంగాణ-పాలకవీడు

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ యువకుని చావుకు పోలీసులే కారణం అంటూ మృతదేహంతో కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించారు.స్థానిక పోలీసులు,హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, పరిసర మండలాల ఎస్ఐలు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని గుడిగుంట్ల పాలెం గ్రామానికి చెందిన ఎస్‌కె.నాగుల్ మీరా తమ నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అయితే మృతునితో పాటు మరో ఇద్దరు డిసెంబర్ 31 రాత్రి, పాలకీడు గ్రామానికి చెందిన పగడాల జ్యోతిబసు, ఓరిగార్ల సైదులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైన కేసులో ఉన్నారు. 31 రాత్రి ప్రమాదంలో గాయాల పాలైన జ్యోతి బస్ అనే యువకుడు హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు.బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సైదులు గౌడ్ జనవరి 2 సోమవారం విచారణలో భాగంగా మృతుడు ఎస్‌కె.నాగుల్‌మీరా, అతని తండ్రి లతీఫ్‌ను, మరో ఇద్దరు యువకులను విచారించారు.రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇంతలో క్షణికావేశానికి గురైన యువకుడు బల్వాన్ మరణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి తక్షణ న్యాయం జరగాలని కుటుంబ సభ్యులు, బంధువులు మొండి పట్టుపడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.సాయంత్రం వేళ స్కూల్ బస్సులో పిల్లలు రోడ్డుపై ఆగిపోయారు. బాధితులకు ఫిర్యాదు ఇవ్వవలసిందిగా పోలీసులు ఎంత నచ్చచెప్పినా వినకపోవడంతో వారిని చెదరగొట్టి పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేయాల్సి వచ్చింది.ఓవైపు మూడు రోజుల కింద ప్రమాదానికి గురైన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడం, మరో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడడంతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని నచ్చచెప్పినా మృతుని బంధువులు వినకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు.





మిడ్ వెస్ట్ గ్రానైట్ పై విజిలెన్స్ విచారణ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలంలోని చిమిర్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో గల మిడ్‌వెస్ట్ గ్రానైట్‌పై వచ్చిన ఆరోపణలపై మంగళవారం విజిలెన్స్ శాఖ డీఎస్పీ కమలాకర్‌రెడ్డి విచారించారు.వివరాల్లోకి వెళితే చిమిర్యాల గ్రామస్తుడైన పూర్ణాచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిడ్ వెస్ట్ గ్రానైట్ ఫ్యాక్టరీ నాలా కన్వర్షన్ లేకుండా మైనింగ్ పనులు చేపట్టుతూ, రైతు బంధు పొందుతూ అలాగే ఎన్ఎస్పీ ఆక్రమించి అనుమతి పొందిన దానికంటే ఎక్కువ విస్తీర్ణంలో గ్రానైట్‌ని వెలికి తీస్తూ, ఫ్యాక్టరీ లోపల అక్రమ నిర్మాణాలు పలు ఆరోపణలపై విజిలెన్స్ డీఎస్పీ ఫ్యాక్టరీ మొత్తం తిరిగి పరిశీలించారు.ఈ విచారణలో భాగంగా జియాలజిస్ట్ అధికారులను, రెవెన్యూ అధికారులను వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఫిర్యాదుపై దర్యాప్తు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఆయన వెంట జియాలజిస్ట్ ఏజి రాంబాబు, విజిలెన్స్ ఎస్ఐ గౌస్,మైనింగ్ ఆర్ఐ కృష్ణంరాజు, రెవెన్యూ ఆర్ఐ కల్యాణి, మండల సర్వేయర్ బిక్యానాయక్ పాల్గొన్నారు.

రెండో విడత 'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుండి నిర్వహించు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కంటి వెలుగు కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ౹౹ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ జిల్లాలోని 475 గ్రామపంచాయతీలలో 616 క్యాంపులు ఏర్పాటు చేసి వందరోజులలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి 50 టీమ్లను ఏర్పాటు చేసినట్లు, ప్రతి టిమునందు ఎనిమిది మంది సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టీములో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక సూపర్వైజర్, ఆప్తమాలజిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రతి క్యాంపు నందు ఆటో రిఫ్రాక్టోమీటర్, లెన్స్, కంటి చూపు పట్టిక, ఒక టార్చ్, అవసరమైన కంటి చుక్కలు ,మందులు ప్రతి క్యాంపు నందు సిద్ధంగా ఉంచుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య సిబ్బంది అందరికీ వాహనాలు, వసతి, భోజన సదుపాయాలు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీకుమారి, డీఎంహెచ్ఓ కోటాచలం, డీపీఓ యాదయ్య, వైద్య సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ

నాగారం :మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామసర్పంచ్ తీగుల్ల స్వరూప ప్రశాంత్‌ను ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ మంగళవారం పరామర్శించారు. సర్పంచ్ అత్త తీగుళ్ల రామనరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ తీగుల్లా రావణాసమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, నాయకులు దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు, ఈరేటి అంజి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూముల పరిరక్షణకు వెంటనే చర్యలు చేపట్టాలని నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మఠంపల్లి నుండి మట్టపల్లి వెళ్ళే రహదారిలో 540 సర్వే నెంబర్ లో 46 ఏకరాల భూమి కబ్జా చేశారని ఆరోపించారు.ఈ భూమిలో గతంలో ప్రభుత్వ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని బోర్డ్ పెట్టినప్పటికీ ఆ బోర్డు ను తొలగించి కబ్జా కు పాల్పడ్డారని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ఉపయోగపడే రూ.100ల కోట్ల విలువైన భూమిని ఇలా కబ్జాలకు పాల్పడడం అన్యాయమన్నారు.హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో రూ.100 కోట్ల గత గ్రామపంచాయితీ ఆస్తులు ఇప్పటి మున్సిపల్ ఆస్తులు కబ్జాకు గురయ్యాయన్నారు.వీటిని వెంటనే రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.విషయాన్ని ఈనెల 6న నియోజకవర్గానికి రానున్న మంత్రి కేటీఆర్‌కు వివరిస్తామన్నారు. అంతేగాక మున్సిపల్ కార్యాలయంలో జరిగే అనేక అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాక వెంటనే సంబంధిత విషయాలపై విచారణ జరిపి బాధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, తేజావత్‌రాజా, నాయకులు సులువ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




మెమో పోయినది

నేను అనగా కాకనూరి నాగలక్ష్మి తండ్రి కాకనూరి ఆదినారాయణ, గ్రామం : సోమారం, మండలం : నేరేడుచర్ల, జిల్లా : సూర్యాపేట అను నేను ద్విచక్ర వాహనంపై సోమారం నుండి నేరేడుచర్ల వస్తుండగా నా యొక్క 10వ తరగతి మెమో :(SL.NO.EE398784,ROll.NO:07877) పోయినది. కావునా దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్లకు తెలియజేయగలరు. సెల్ : 9652652879, 9515008323.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి



తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ -రాజాపేట

సావిత్రిబాయి ఫూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తహవసీల్దార్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్, ఓయూ జేఏసీ నాయకులు మోత్కుపల్లి రాజు, జర్నలిస్టు సంఘం నాయకులు చీర మహిపాల్, సిద్దులు, బీసీ యువజన సంఘం నాయకులు నరుండ్ల కరుణాకర్, తదితరులు ఉన్నారు.

నేడు టీఎల్ఎం మేళ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నేడు రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఉపయోగిస్తున్న టీచర్ లర్నింగ్ మెటీరియల్ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్టు మండలం విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి, తొలిమెట్టు నోడల్ అధికారి హేర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఎన్విరాన్మెంటల్ సైన్స్‌కు సంబంధించిన టీఎల్ఎం ప్రదర్శన ఉంటుందని, ఈ మేళలో 150 మంది ఉపాధ్యాయులు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మేళ జరుగుతుందని పేర్కొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ ప్రకటించి విస్మరించిన ఎమ్మెల్యే సునీత

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అమలు చేయడం మరిచారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ పట్టణ, మండల జనరల్ బాడీ సమావేశం ఏసి రెడ్డి భవనంలో మండల కమిటీ సభ్యులు సుధా గాని సత్య రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ను రెవిన్యూ డివిజన్ గా మారుస్తామని పత్రిక ముఖంగా ప్రకటించిన ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని అతి త్వరలోనే ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పి రెండేండ్లు గడిచిందని గుర్తు చేశారు. దాని ఉసేత్తక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆలేరు ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో పయనించడం కోసం ,రెవెన్యూ డివిజన్ తో పాటుగా గంధ మల్ల రిజర్వాయర్



నిర్మాణం కూడా చేయాలని, ఈ ప్రాంతంలో తాగు ,సాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్ నుండి కనీసం గంధమల్ల రిజర్వాయర్ కోసం నిధులు సాధించలేకపోవడం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినట్లే అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలు ఇతర సదుపాయాలు లేనందున ఈ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రాన్ని కలుపుతూ వివిధ గ్రామాలకు బ్రిడ్జిల నిర్మాణం త్వరితగతిన నిర్మించాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,ఖాళీ స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న వారికిఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ, మండల కార్యదర్శులు ఎంఏ.ఇక్బాల్, ధూపటి వెంకటేష్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మొరిగాడి చంద్రశేఖర్ , వ్యకాస మండల అధ్యక్షులు జూకంటి పౌలు, మండల నాయకులు సుధాగాని సత్య రాజయ్య, ఘనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, మొరిగాడు మహేష్, ముదిగాడి అజయ్, ఎలుగల శివ,కాసుల నరేష్, వడ్డేమాన్ బాలరాజు, కేతావత్ లక్ష్మి, రాములు నాయక్,గజ్జల నరసింహులు, సిరిగిరి సారయ్య, అందే.అంజయ్య ఎర్ర రాజు, దండు నాగరాజు, గొడుగు దాసు, ఘనగాని రాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్ల, కురుమల బ్యాంకు అకౌంట్‌ల ఫ్రీజింగ్ ఎత్తేయాలి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

గొల్ల కురుమల బ్యాంకు అకౌంట్‌ల ఫ్రిజింగ్‌ను వెంటనే ఎత్తేయాలని, లేని పక్షంలో తగిన బుద్ధి చెప్పి బీఆర్ఎస్‌ను ఇంటికి పంపిస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో ఆయన విలకర్లతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలకు చేసిన అన్యాయంపై మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల్లో 1.74 లక్షల చొప్పున నగదు బదిలీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఎన్నికలు అయిపోయాక బ్యాంకు ఫ్రీజింగ్ చేసారని మండిపడ్డారు. అకౌంట్ ఫ్రీజింగ్ చేయడం వల్ల ధాన్యం అమ్ముకున్న డబ్బులు తీయడానికి రావటం లేదని, రైతు బంధు డబ్బులు కూడా తీయడానికి రాకపోవడంతో గొల్ల కురుమలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ ఫ్రీజింగ్ తీసేసి గొల్ల కురుమలకు ఇచ్చిన మాట ప్రకారం నగదు బదిలీ



చేయాలని డిమాండ్ చేశారు.ల ేకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున్న పోరాటం చేస్తామని హెచ్చరించారు,దయచేసి గొల్ల కురుమలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మల్లేశం, వెంకటేశ్వర రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీ అభివృద్ధి

- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీని ప్రాణాళికాబద్ధంగా అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనుల్లో భాగంగా మంగళవారం 2వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీకి రూ.15 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రితో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా నిధులు మంజూరు చేయిస్తూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, మురికి కాల్వలు, రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులుచేపట్టి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, మలిపెద్ది రజిత, దబ్బెటి విజయ, వనం స్వామి, కూరెళ్ల కుమారస్వామి, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, రైతుబంధు మండలఅధ్యక్షుడు కొండా సోంమల్లు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన రిపోర్టర్ గుంటి అయిలయ్య తండ్రి రామనర్సయ్య, మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బత్తిని హన్మంతు కుమారుడు రాంబాబు ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతులచిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిపోర్టర్ అయిలయ్య కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2, 10వ వార్డులకు చెందిన వివిధ పార్టీల నుంచి 150 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలన్నారు.



పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-గుండాల

పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలుస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన ఆది అనూష అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆమెకు మంజూరైన సీఎం సహాయనిధి ఎల్ఓసీ చెక్కు రూ.2లక్షలను బాధితురాలి తండ్రి బోజరాజుకి మంగళవారం తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బొంగు శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి కుమ్మరికుంట్ల రవీందర్,మైనార్టీ నాయకుడు ఎండీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిల్క్ నగర్, మార్కండేయ కాలనీలో చేనేత కార్మికులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ.ఏజాస్, వల్లేపు ఉప్పలయ్య, ఎ. ఆంజనేయులు, ద్వారపు శంకర్, కర్రె అజయ్, పర్రే రమేష్, చేనేత కార్మికులు రేగోటి ఉప్పలయ్య, రేగోటి వెంకటేష్, మచ్చ శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, చింతకింది కృష్ణహరి,డాక్టర్ నాగరాజు, చిట్టి మెల్ల కృష్ణ, చింతకింది గిరిధర్, ఎలగందుల బాలయ్య, కామిని చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు



అడ్డగూడూరు

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూరు

నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మోత్కూరులో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిలిండో చైర్మన్ కంచర్లఅశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరుపల్లి సంతోష్ రెడ్డి, మండల,మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రహి మున్నీసా , ఆజింపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి పూలమ్మ , కూరాకుల రవీందర్ , సోమేశ్వర్ , యాదగిరి , చంద్రశేఖర్ రెడ్డి , స్వామి , రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు కొనుక్కునే అవకాశం కల్పించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల పథకం కోసం గొల్ల కురుమల ఖాతాలో జమచేసిన నగదుతో గొర్రెలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ బుధవారం పశు వర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హైదరాబాదులోని ఆయన ఛాంబర్‌లో ఆ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. మునుగోడు ఉప ఎన్నికల ముందు నియోజకవర్గంలోని 7600 మంది గొల్ల కురుమలకు గొర్రెల పథకంలో గొర్రెలకు బదులుగా రూ.లక్షా58 వేల రూపాయలు జమ చేసి ఖాతాలను నిలుపుదల చేసిన దానిని ఎత్తివేయాలని కోరారు.ఖాతాలను ఫ్రిజ్ చేయడంతో సొంత డబ్బులు.ధాన్యం అమ్మి కోగా వచ్చిన డబ్బులు రైతుబంధు డబ్బులు తీసుకోకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్పందించిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ వెంటనే డైరెక్టర్ రామచంద్ర తో పాటు సంబంధిత అధికారులు పిలిచి మాట్లాడారు.గొర్రెలకు కొనుగోలుకు చర్యలు చేపట్టాలని 12తేదీలోపు పూర్తి కావాలని ఆదేశించారు. నల్లగొండ. యాదాద్రి భువనగిరి



జిల్లా కలెక్టర్లతో ఫోన్లో మాట్లాడారు. ఇతర డబ్బులు తీసుకుటకు ఫ్రీజింగ్ ను తొలగించాలని గొర్రెల కొనుగోలు పై గొల్ల కురుమల అభిప్రాయాలు తీసుకుని ఇతర రాష్ట్రంలో వారికి నచ్చిన చోట కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, వంగూరి సత్తయ్య యాదవ్,ఈడుదుల ఐలయ్య, జనగాం వావిలపల్లి గొర్లకాపరుల సంఘం అధ్యక్షులు కుట్ల నర్సింహ,బచ్చనగోని సుభాష్,నాయకులు వంగూరి యాదయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

దివిస్ పరిశ్రమ అధ్వర్యంలో మండలంలోని పిపల్ పహాడ్ గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీరీక రాణి మాట్లాడుతూ గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వెటర్నరీ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పశువులకు సీజనల్ గా సోకే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సుమారు 90పశువులకు,58మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ సీఎస్ఆర్ ఇంచార్జి వెంకటరాజు, సాయికృష్ణ, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయురాళ్ళ ని పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతమైన దిశగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి .రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఆడకు బాలస్వామి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ముదిగొండ. శ్రీకాంత్, ఆలెటి. అనిల్ కుమార్, చిమ్మి. శివమల్లు, సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి అలంకారంలో నరసింహుడు

రెండో రోజు అధ్యయనోత్సవాలు



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

స్వయంభు ఆలయంగా వెలసిల్లుతున్న యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు మంగళవారం రెండోవ రోజు కొనసాగాయి. ఉదయం ఆలయంలో నిత్యారాధన అనంతరం అధ్యయనోత్సవాల్లో భాగంగా దివ్య ప్రబంధ పారాయణం పారాయణుకులతో చేపట్టారు.అనంతరం స్వామివారిని వేణుగోపాలస్వామిగా అలంకారం చేసి భక్తుల దర్శనార్థం ఆలయ ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు.ఈ వేడుకలను పంచరాత్ర ఆగమరిత్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి , ఈఓ గీతా పర్యవేక్షకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

జైని మల్లయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి



నవతెలంగాణ - భువనగిరి

సాయుధ పోరాటంలో సమరసేనానిగా పనిచేసిన జైని మల్లయ్య గుప్తా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జి .రఘుపాల్ పిలుపునిచ్చారు. దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని సుందరయ్య భవన్‌లో స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు జైని మల్లయ్య గుప్తా సంస్మరణ సభ ట్రస్ట్ చైర్మెన్‌గూడూరు అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి కేంద్రంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వన్న భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో రేణిగుంట చింతలపూడి రామ్ రెడ్డి దళంలో దళ సభ్యుడిగా చేరి పోరాడిన చరిత్ర మల్లయ్యది అన్నారు. జమీందారీ, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక సమస్యలపై సంఘటిత ఐక్య పోరాటాల ద్వారా ఎదుర్కోవాలని జైని మల్లయ్య స్ఫూర్తితో 11వ ఆంధ్ర మహాసభకు ఆతిథ్యం ఇచ్చిన భువనగిరికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. నేటి యువతరం జైని మల్లయ్య స్ఫూర్తిని అలవర్చుకొని పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, బీఎస్పీ జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ , కోశాధికారి మాటూరి బాలరాజ్ ,ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ,బట్టుపల్లి అనురాధ ,సీపీఐ జిల్లా నాయకులు ఏషాల అశోక్, రైతు సంఘం అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, గడ్డం వెంకటేష్, వనం రాజు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మంగ నరసింహులు, కల్లూరి మల్లేశం పాల్గొన్నారు.

ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి ఫూలే

వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆధునిక భారత చరిత్రలో ధృవతార సావిత్రిబాయి పూలే అని ఆమె స్ఫూర్తితో విద్యా పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం,ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో సావిత్రిబాయి పూలే 192 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అనాజిపురంలో విద్యారంగం - ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రిబాయి పూలే ఒకరిని ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయినినని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను మొత్తం ప్రయివేటీకరణ చేయాలని కుట్ర చేస్తుందన్నారు. విద్య రాష్ట్రాల పరిధిలో ఉన్న హక్కులను అరించి కేంద్ర ఆధీనంలో తీసుకొని మరో మారు మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చిన అశాస్త్రీయమైన విద్యను ముందుకు తెచ్చి మూఢ విశ్వాసాలను పెంపొందిస్తూ భూత వైద్యం కూడా ప్రవేశపెట్టాలని కుట్రలు చేస్తున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాటాలకు సిద్ధమై తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి, ఉపాధ్యాయులు పి.మురళి, వి.శ్రీదేవి, బి.నారాయణ మరియు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మునుగుంట్ల శ్రీనివాస్, ఎల్ఐసి ఏవోఐ జిల్లా నాయకులు ఏదునూరి మల్లేశం, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, ఎన్‌పీఆర్‌డీ జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొల్లపల్లి కిషన్, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు కొండ అశోక్, జీఎంపీఎస్ మండల నాయకులు కూకుట్ల కృష్ణ , ఐద్వా మండల నాయకురాలు కొండ హైమావతి, డీవైఎఫ్ఐ మండల మాజీ కార్యదర్శి ఏదునూరి వెంకటేశం, వ్యకాస నాయకులు బొల్లెపల్లి పరమేష్, కడారి కృష్ణ, నాగుల పాండు, చేగురి రాజు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

సావిత్రి బాయి పూలే జయంతి ని అధికారికంగా నిర్వహించాలి

చదువుల తల్లి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే జయంతి ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఎంపీపీ నరాల నిర్మల డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు రావుల రాజు, మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పీసీసీ సభ్యులు తంగెళ్ళపల్లి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, మండల సహాయకార్యదర్శి బోలేపాక విష్ణు,కళాశాల కన్వీనర్ సీరి,కో-కన్వీనర్ ఆముల్యా నాయకులు వేముల ఇమ్మానిల్,రాచమల్ల రాజు కళాశాల నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మాతృమూర్తి, దేశ సామాజిక మార్పుకు మార్గం చూపిన మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే అని, నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి విజ్ఞానకేంద్రంలో వ సంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ



మోత్కూర్

సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండలకార్యదర్శి బొజ్జ బాలయ్య, నాయకులు చీరిక సంజీవరెడ్డి, మానె సాలయ్య, మామిడి స్వరూప, పద్మ, యాట బాలరాజు, రమేశ్, బోయ యాదయ్య, శ్రీను, మదార్, అంతటి అశోక్, బాలనర్సింహా, కొంతం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఐద్వా ఆధ్వర్యంలో: చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మంగళవారం ఐద్వా మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు జయమ్మ, రేష్మ, ఆండాలు, అనురాధ, స్వరూప, స్వప్న, శారద, రేణుక, పద్మ నర్మద, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

భువనగిరి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ,సందెల రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర నాయకులు సురుపంగ శివలింగం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కృష్ణలి మాట్లాడారు. సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ దేశంలో మహిళలు విద్యకు సామాజిక గౌరవాలకు దూరంగా ఉన్నారన్నారు . జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు బోడ హనుమంత్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

మోత్కూరు : సావిత్రిబాయిపూలే 192వ జయంతిని మంగళవారం మోత్కూరులో సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి, బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించిఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి,సీఐటీయూ జిల్లా నాయకుడు కూరెళ్ల నర్సింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, నాయకులు గుండగోని రామచంద్రు, శ్రీనివాస్, డి.సత్యనారాయణ, అవిశెట్టి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్



చౌటుప్పల్

పీఆర్టీయూ-2023 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవూర

పీఆర్టీయూ పెద్దవూర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి హాజరై 2023 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయలు చాలా ఏండ్లుగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రి యను నిర్వహించడానికి సీఎం కేసీఆర్ సుముఖంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు దండ వీరారెడ్డి, ప్రధానకార్యదర్శి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు రూపారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, సక్రునాయక్, దేవేందర్, లక్ష్మిప్రభ, హిమవంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే టీఎల్‌ఎం కిట్ అందించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో 1 నుండి 5 వ తరగతి వరకు బోధనాభ్యసన సామగ్రి(టీఎల్‌ఎంకిట్)ని ప్రభుత్వమే అందించాలని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రాథమిక పాఠశాలలో చదవడం, రాయడం, గణిత చతుర్విధ ప్రక్రియలలో కనీస సామర్థ్యాలను సాధించడానికి పాఠ్యాంశాల బోధన సులభతరంగా, అర్ధవంతంగా, వేగవంతంగా విద్యార్థుల అభ్యసన స్థాయిలను స్థిరీకరించడానికి బోధనా అభ్యసన సామగ్రి (టిఎల్‌ఎం) ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

శబరిమలలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, ఆర్గనైజర్ జగని ప్రసాద్, 18వ పడి సందర్భంగా శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానంలో నడకదారి నుండి వెళ్ళు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల నుండి సుమారు పదివేల మందికి పైగా అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోటీమ్ లీడర్ యస్వంత్ స్వామి, బోనగిరి శ్రీను స్వామి, వినయ్‌స్వామి, సాయి మణికంఠస్వామి, చక్రిస్వామి, హరిహర పుత్ర భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

విజయేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన దుర్గం ప్రభాకర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లాకు చెందిన బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు క్రైస్తవ నాయకులు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్‌కు క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ సామాజిక సేవా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి తిప్పన విజయేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగాకలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా క్రైస్తవుల తరపున శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.స్వీట్స్ పంచారు.అనంతరం బేతెస్థ మినిస్ట్రీస్ క్యాలెండర్ వారికి అందించారు.ఈ సందర్భంగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి మాట్లాడుతూ మన సూర్యాపేట జిల్లాకు చెందిన దుర్గం ప్రభాకర్‌కు రెండు సార్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సామాజిక అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీస్ ఆఫీస్ స్టాప్ గుగులోత్‌గిరి, టి.మంగతాయి,ఆనంద్, ఎస్‌కె.అబ్దుల్లా, రుక్సానసుల్తానా, కొండ చంద్రు,తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి జిల్లా కమిటీ ప్రత్యేక కృషి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో మైనారిటీ సంక్షేమానికి జిల్లా కమిటీ ప్రత్యేక కృషి చేస్తుందని టీఎస్ తెలంగాణ స్టేట్ మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ బడేసాబ్ అన్నారు.మంగళవారం నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్ లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజేంద్ర రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ మైనారిటీ ఉద్యోగులు ఐక్యతతో పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, జిల్లాలో ముస్లింల సంక్షేమానికి తమవంతు సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ ఉద్యోగులు రుక్సానా, హబీబ్ మొహమ్మద్, అబ్దుల్లా, రఫీయూన్నిసా బేగం, హర్షద్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని ప్రజల ఇబ్బందులను 48 వార్డుల సమస్యల నివారణ కు వెంటనే చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,సీనియర్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ అన్నారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సూచనల మేరకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ కమిషనర్ రామానుజులరెడ్డికి వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పడ కేసిందని, రోడ్లు మొత్తం గుంతలమయమయ్యాయని తెలిపారు.అదేవిధంగా మంచినీటి సరఫరాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఇదిగాక పట్టణంలో కుక్కలు, పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని తెలిపారు.48 వార్డులలో చేయాల్సిన అభివృద్ధి పనుల అంచనాలు కౌన్సిలర్లు అందజేసినా 5వ తేదీన జరిగే సాధరణ సమావేశంలో చేర్చలేదని ధ్వజమెత్తారు.వాటిని వెంటనే ఎజెండాలో చేర్చాలని డిమాండ్ చేశారు.కమీషనర్ వెంటనే స్పందించి ప్రజా సమస్యల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు యెద్లగంగా భవాని, వేములకొండపద్మ, ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి సాగర్‌రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, సూర్యాపేట కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు యడ్ల వీరమల్లుయాదవ్, కాంగ్రెస్ జిల్లాకార్యదర్శులు పిడమర్తి మల్లయ్య, నాగులవాసు, చెరుకు రాము,ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు రెబల్ శ్రీను, జిల్లా నాయకులు వీవీఎల్‌నరేందర్‌నాయుడు, గడ్డం వెంకన్న, సాజిద్, కిషన్, కోడి శివ పాల్గొన్నారు.

సావిత్రిబాయిఫూలే 192వ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

భారతదేశ మొదటి ఉపాధ్యాయుని, సంఘ సంస్కర్త, స్త్రీల హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నేరేడుచర్లలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్వర్యంలో ఆమె చిత్రపటానికి డీఈఓ అశోక్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్త్రీ జనోద్దరణకు సావిత్రిబాయిఫూలే చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ.అనిల్‌కుమార్, మండల విద్యాధికారి చత్రు,మండల నోడల్ ఆఫీసర్ సైదానాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పరమేశం, మండల ప్రధాన కార్యదర్శి అక్కయ్యబాబు, మండలఉపాధ్యక్షురాలు మాధవి, మజీదాభేగం,నర్సింహారావు, రాఘవరెడ్డి,వెంకటేశ్వరరావు, సైదులునాయక్, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, జైహింద్‌బీ, విజయశేఖర్ పాల్గొన్నారు.

సామాజిక విప్లవ కారిణి శ్రీమతి సావిత్రిబాయిపూలే అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు,బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్‌కుమార్, జనసేన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు, టీడీపీ నలగొండ పార్లమెంటరీ అధికార ప్రతినిధి వింజమూరు వెంకటయ్య, బీఎస్పీ జిల్లా సెక్రెటరీ ఉపేందర్,సీపీఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,సీపీఐ నాయకులు రావుల సత్యం, ఓజో ఫౌండేషన్ నేరేడుచర్ల బాధ్యులు ఇంతియాజ్ , బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వివిధ పార్టీలకు చెందిన తక్కెళ్ళ నాగార్జున, వాసా పల్లయ్య,వాస కర్ణాకర్, పోలె వెంకటేశ్వర్లు జల్లి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు.మండలకేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్,దేవాలయ చైర్మెన్



తిరుమలగిరిలో..

చిల్లంచర్లవిద్యాసాగర్,బీఆర్ఎస్ నాయకులు జిల్లాకిరణ్‌కుమార్, కొప్పోజు వెంకన్న,అంకిరెడ్డి శ్రీనివాస్, బరికే శ్రీనివాస్, కోమారి నాగరాజు,రాగి అనిల్, గుగ్గిళ్ల వేణు, రవీందర్ నాయక్,సందపృథ్వీ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలకేంద్రంలో మహాత్మాజ్యోతిరావుఫూలే, సావిత్రిబాయిఫూలే విగ్రహాలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాములుగౌడ్, మండల ప్రధానకార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్, ఎల్లబోయిన భిక్షం, ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ :మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు.పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఆమె జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: మహిళ విద్యా ఉన్నతి కోసం మహోన్నతంగా శ్రమించిన ఈ దేశపు మొట్టమెదటి ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిఫూలే అని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్య,మాలమహానాడు రాష్ట్ర అద్యక్షుడు తల్లమల హసెన్ లు అన్నారు. తెలంగాణ జనసమితి, మాల మహానాడు,ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో స్థానిక ఫూలే విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొడ శ్రీరాములు, జనసమితి నాయకులు నారబొయిన కిరణ్,కంబాలపల్లీ శ్రీనివాస్,బంధన్‌నాయక్, వీరేశ్, ఎడిండ్ల అశోక్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానికజిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య మాట్లాడుతూ బాలికల విద్య కోసం ఆమె విశేష కృషిని చేశారని కొనియాడారు.ఈమె 1831



నేరేడుచర్లలో...

సంవత్సరం జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగాం లో జన్మించారని తెలిపారు .ఈమె వివాహం సంఘసంస్కర్త అయిన జ్యోతిబాపూలే తో జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పది మంది మహిళలు ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.అరుణభారతి, జై క్రాంతిప్రభ, శోభారాణి, వి.శ్రీలతవి, ఇందిరమ్మ, వెంకటయ్య, యాకయ్య, ఎస్‌కే.సయ్యద్, బండి పాపిరెడ్డి, బి.ఆడం,డి.లాలు, బిందులత పాల్గొన్నారు.

చింతలపాలెం: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు డియన్ శ్రీదేవీ అన్నారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో షేక్ జియాలుద్దీన్, రుద్రపంగు రమేష్, షేక్ గులాం హుస్సేన్, చింతిరాల రవి, మాళావత్ స్వామి, శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకళ, స్లీవారెడ్డి, అన్నపూర్ణ, చాంప్లా, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: మహిళలను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే అని పూలే ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్నా శ్యామ్ లు అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్సీ స్టడీ సర్కిల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీ కృష్ణ , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి :మండలకేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.పూలే చిత్రపటానికి ఆమె పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.తిరుమలగిరి మండలకేంద్రంలోని పూలే చౌరస్తా వద్ద సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే అధ్యయన వేదిక అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, కళాశాల కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గాదరబోయిన లింగయ్య, పత్తిపురం యాదగిరి అధ్యాపకులు ప్రభాకర్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిఫూలే జయంతి సందర్భంగా ఉచిత షుగర్ క్యాంప్ నిర్వహించారు.20 మందికి పరీక్షలు చేసి ముగ్గురికి షుగర్ ఉన్నట్లు నిర్ధారణ చేసి వారిని హాస్పిటల్‌కు వెళ్లి డాక్టర్ సలహా తీసుకావాలని సూచించారు.అదేవిధంగా మధ్యాహ్నం సమయంలో డిగ్రీ కాలేజీలో ఎగ్జామ్ రాసే విద్యార్థినులకు పూలే జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ సురేష్ కుమార్, సోమేష్, లయన్ లేడీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను బీజేపీ కార్యకర్తలు,నాయకులు ఇంటింటికీ తీసుకెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు కోరారు.మంగళవారం మండలంలోని నెమ్మికల్‌లో గల ఏవీజీఏసీ ఫంక్షన్‌హాల్‌లో మండల పోలింగ్ బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తికేంద్ర ఇన్‌చార్జిల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు ఐదు లక్షల వరకు వైద్యం ఖర్చు కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఉన్న ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తే నరేంద్ర మోడీకి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువస్తే ఆ పథకానికి సంబంధించిన ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.అనంతరం బీఆర్ఎస్ నుండి మిడతనపల్లి మాజీ సర్పంచ్ మూరగుండ్ల గంగయ్య, వార్డు సభ్యులు మూరగుండ్ల పెద్దవెంకన్న బీజేపీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పందిరి రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాటి కర్నాకర్‌రెడ్డి,నాయకులు కాప రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంధ్యాల సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా నాయకులు ఎండి అస్లాం, యువ మోర్చా జిల్లా నాయకులు పందిరి మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తండు లింగయ్య, సకినాల వెంకన్న, దండ వెంకటరెడ్డి మాధగోని యాదగిరి, బెల్లంకొండ పర్వతాలు, చందు, గోగుల వెంకట్ రెడ్డి, నరేందర్, నవిలే లింగరాజు పాల్గొన్నారు.



మహిళల చదువుకోసం పోరాటం చేసిన మహనీయురాలు

నవతెలంగాణ - భువనగిరి

మహిళలకు చదువు కావాలని పోరాటం చేసిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రైమ్స్ జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య అందుతే అసమానతలు పోతాయని భావించిన సావిత్రిబాయి పూలే ఆనాటి సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని మహిళలు చదువుకునే విధంగా పోరాటం నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చింతల శివ నాయకులు ఎంబడి సాయి ఈర్ల కార్తీక్, అజయ్ ,బానోత్ అనిల్ నెల్లిగొండ సాయి, వెంకట్. కళాశాల అధ్యాపక బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని జిల్లాకేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్లు, పసనాది సంతోష , కొమ్ము సరిత భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి బండారు రవివర్ధన్ , సీనియర్ నాయకులు బట్టు రామచంద్రయ్య , వడ్డేపల్లి దాసు,జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ అన్నంపట్ల బాలస్వామి , కోశాధికారి బండారు జహంగీర్ , మహిళా కన్వీనర్ పసునాది రజిత , తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ,సావిత్రి భాయ్ పూలే 192 వ జయంతి సందర్భంగా,మండలం మర్యాల గ్రామం లో ఎంఆర్పీఎస్ ,అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపతి ఎల్లేష్,ఎర్రోళ్ల జహంగీర్, సంగి చక్రి, పోషయ్య, సర్వయ్య, మహేష్, కుమార్, సాయి, బన్నీ, వినయ్, సాయి, దశరథ, బాలయ్య, జానీ, పోచయ్య, జానీ, దేవేందర్, సురేష్ పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళా విద్యార్థుల విద్యా,విజ్ఞానంలకు దోహదం

నవతెలంగాణ-గుండాల

విద్యార్థులకు సులభంగా విద్యను బోధించేందుకు ఉపయోగపడే బోధనాభ్యాసన సామాగ్రి ఉపాధ్యాయులు తయారు చేసి బోధించడం అభినందనీయమని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు.మంగళవారం జెడ్పీ హెచ్ఎస్ లో మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళా(తొలిమెట్టు) కార్యక్రమాన్ని జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్ తో కలిసి ప్రారంభించారు.మండలంలోని 19 ప్రభుత్వ పాఠశాలల 46 మంది ఉపాధ్యాయులు తయారు చేసిన 80 బోధనాభ్యాసనా సామాగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధనాభ్యాసన మేళా ద్వారా విద్యార్థులలో గుణాత్మక విద్య,విజ్ఞానం పెంపొందించేందుకు దోహద పడతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి శ్రవణ్ కుమార్,సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్,తహశీల్దార్ జ్యోతి,ఎంపీడీఓ శ్రీనివాసులు,ఎంఈఓ శ్రీధర్,హెచ్ఎం గిరివర్ధన్,ఎస్ఎంసీ చైర్మన్ ఎండీ అబ్బాస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,రాములు,వెంకటేష్, యాదగిరి,రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హీరేకర్ రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్వి శ్రీనివాస్ గౌడ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ,ఎంఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇటుకల దేవేందర్ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్, బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు హీరేకర్ లాఖన్ జీ వనం రాజు ఎండి కరీం కనుకుంట్ల రమేష్ కోటి బిచ్చాల అనీల్ పాల్గొన్నారు.

వాన పాముల కృత్రిమ ఎరువుతో అధిక దిగుబడి

నవతెలంగాణ -ఆలేరురూరల్

సేంద్రియ వ్యర్థ పదార్థాల మీద ప్రత్యేకమైన వాన పాములను ప్రయోగించుట ద్వారా తయారు చేయబడే కంపోస్టు ఎరువునే వర్మీ కంపోస్టు ఎరువు అంటారని మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆరుట్ల కొండల్ రెడ్డి విజేందర్ రెడ్డి గడ్డం నాగరాజు పొలంలో వానపాముల ఎరువుల తయారీ పరిశీలించి మాట్లాడారు వర్మి కాంపోస్టును రైతులు ఎకరానికి 8 నుండి 12 క్వింటాళ్ల వరకు వివిధ పంటలకు వాడవచ్చు అన్నారు .పండ్ల తోటలకు కూడా బాగా ఉపకరిస్తుందన్నారు. ప్రతి చెట్టుకు ఐదు నుండి 10 కిలోల వరకు ఎరువులను వేయడం వల్ల మంచి ఫలితాలను సాధించవచ్చు అన్నారు మొదటగా వానపాములను కొనవాల్సి వస్తుంది తర్వాత అవే రుద్ది చెందుతాయని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు నివాళులు

నవతెలంగాణ-మోటకొండూరు

మండల కేంద్రానికి చెందిన తండ నారాయణ గౌడ్ , రంగయ్య గౌడ్ మాతృమూర్తి లక్ష్మమ్మ మృతిచెందింది. ఆమె పార్థివ దేహాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్గౌడ్ సందర్శించి పూలమాల వేసి ,నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

బ్రహ్మకుమారిస్ రాజయోగ విధానం అద్భుతం

- రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ

నవతెలంగాణ -బీబీనగర్



బ్రహ్మకుమారిస్ రాజయోగ విధానం అద్భుతమని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ అన్నారు, మంగళవారం యాదాద్రిభువనగిరి బీబీనగర్లో మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల బ్రహ్మకుమారి సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన రైజ్ ప్రాజెక్టును రాష్ట్రపతి రాజస్థాన్లోని మౌంట్ అబూలో నుంచి ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రహ్మకుమారిస్ సంస్థలు తనకు ఉన్న అనుబంధాన్ని తెలియపరిచారు. తన జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, అందకరంగా అనిపించినప్పుడు బ్రహ్మకుమారిస్ నేర్పిన రాజయోగవిధానం అద్భుతమైన వెలుగును చూపించిందని తెలిపారు. ఆధ్యాత్మిక ద్వారా మనసు స్వచ్ఛందంగా ఆరోగ్యంగా మారుతుందని తద్వారా వాతావరణం కూడా స్వచ్ఛంగా శక్తివంతంగా మారుతుందని పేర్కొన్నారు, రైజ్ ప్రాజెక్టు ద్వారా బ్రహ్మకుమారిస్ సోదరీ సోదరులు ప్రతి గ్రామానికి శాంతి ఆనందాలను తీసుకొస్తున్నారని తెలిపారు, బ్రహ్మకుమారీలు అంకితభావంతో చేసే సామాజిక సేవలు చాలా గొప్పవని పేర్కొన్నారు, మానవ జీవితాన్ని శాంతిమయం చేసి స్వర్ణభరితవాన్ని నిర్మించాలని బ్రహ్మ బాబా సంకల్పం అతి త్వరలో సహకారం కాబోతుందని అన్నారు, ప్రపంచమంతా ఆధ్యాత్మిక శక్తి గల భారత ఐక్య గురువుగా అంగీకరిస్తుందని తెలిపారు. హైదరాబాదులోని బ్రహ్మకుమారి సంస్థలు సైలెంట్ సెంటర్ను మానవ కళ్యాణాన్ని, శాంతి, ఆనందాల సమాజాన్ని స్థాపించడంలో కీలకపాత్ర పోషించగలవని తెలిపారు. అనంతరం రాష్ట్రపతి ప్రారంభించిన రిట్రీట్ సెంటర్ శిలాఫలకాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరాజన్ ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రహ్మకుమారి మ్యూజియంలో వసుదైవ కుటుంబాన్ని ప్రతిబింబించే చిత్రాల ద్వారా కుటుంబ సంబంధాల గొప్పతనాన్ని వివరిస్తుందని అన్నారు, మానవ జీవితంలో అత్యంత శక్తివంతమైన గుణం సైలెన్స్ అని అన్నారు, మెడిటేషన్ ద్వారా బ్రహ్మకుమారీలు మానసిక మార్పుల కోసం చక్కని మెళకువలు నేర్పిస్తున్నారని తెలిపారు, సైలెన్స్, రీట్రీట్ సెంటర్లో ఆధ్యాత్మికతను, ప్రశాంత, సైలెన్స్ పెంపొందించే మానవ సేవ కార్యక్రమాలు జరుగుతూ ఉండాలని ఆకాంక్షించారు, తాను స్వయంగా బ్రహ్మకుమారి కేంద్రంలో సందర్శించినప్పుడు అపూర్వమైన అనుభూతిని పొందుతుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ప్రధాన చీఫ్ అడ్మినిస్ట్రేషన్ దాదీ రితిన్, జాయింట్ అడ్మినిస్ట్రేటివ్ సంతోష్ దీదీ ఢిల్లీ ఓంశాంతి రిట్రీట్ సెంటర్ డైరెక్టర్ భూపాల్ రెడ్డి, డీఎస్పీ నారాయణరెడ్డి, ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణీత పింగళ్ రెడ్డి, ఎంపీటీసీ భీమ్లా నాయక్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఎన్సీబీసీ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య ,రిట్రీట్ సెంటర్ రాహుల్ దీదీ, సునీత దీదీ, బాబ్జి, సరళ, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముగ్గురు డాక్టర్లు

నవతెలంగాణ ఎఫెక్ట్'

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముగ్గురు రెగ్యులర్ డాక్టర్లు నియమితులయ్యారు.ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టుల్లో డాక్టర్లు అమరావతి, నిరోశ, హేమంత్ లను నియమిస్తూజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జున్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు డాక్టర్లు ఈనెల 2న ఆస్పత్రిలో విధుల్లో చేరారు. ఆస్పత్రిలో నలుగురు రెగ్యులర్ డాక్టర్లు, ఒక ఆయుష్ డాక్టర్ ఉండగా నలుగురు డాక్టర్లకు పీజీ వచ్చి ఉన్నత చదువుల కోసం వెళ్లిపోగా, ఆయుష్ డాక్టర్ డిప్యూటేషన్ పై హన్మకొండకు వెళ్లారు. దీంతో ఆస్పత్రిలో డాక్టర్లు లేక రోగులు, గర్భిణిలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చేవారికి సిబ్బందే దిక్కయ్యారు. ఆస్పత్రిలో డాక్టర్లు లేకపోవడం, రోగులు పడుతున్న ఇబ్బందులను 'నవ తెలంగాణ' పలు దఫాలుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రికి దిక్కెవరు', 'ప్రభుత్వ ఆస్పత్రిలో నాలుగు డాక్టర్ పోస్టులకు మూడు ఖాళీ', అన్న శీర్షికలతో సమస్యలను వెలుగులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో స్పందించిన జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు ఆస్పత్రికి రెగ్యులర్ డాక్టర్లను నియమించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. తమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్లను నియమించాలని పలుమార్లు ధర్నాలు, అధికారులకువినతిపత్రాలు అందజేసినట్టు తెలిపారు.



మల్లారెడ్డి కి పుష్పగుచ్ఛం అందించిన కిషన్

నవ తెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ కే వి రాష్ట్ర అధ్యక్షులు పంగకిషన్ మంత్రి మల్లారెడ్డి ని వారి నివాసంలో కలిసి మంగళవారం పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

గిడ్డంగుల ఏర్పాటును పరిశీలించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - అడ్డగుడూర్

మండల పరిధిలోని చౌల్లారామరం శివారులో ఏర్పాటు చేసిన 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగులను మంగళవారం తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ గాధరి కిషోర్ కుమార్ పరిశీలించారు. ఈ నెల 8 న మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని కోరారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూప టి వెంకటేష్ అన్నారు. సోమవారం ఆలేరు మండలం శర్బనపురం గ్రామంలో కారే రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 25 వేలు మాత్రమే మాఫీ చేసిందన్నారు. ధరణిలో ఉన్న అన్ని లోపాలను సరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచి ఐదుగురు నడ్డి విరిచిందని పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్త రాజయ్య ,బుగ్గ నవీన్ ,శాఖ కార్యదర్శి సిరిగిరి సారయ్య ,మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య ,మాజీ పాల సెంటర్ చైర్మన్ బద్ద ముత్తిరెడ్డి, బుగ్గ ఎర్రయ్య ,నాయకులు అంగడి నాగేష్ ,సైదపురం అశోక తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొల్కార్ సాయిరాం , చీమ మహేష్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక సవిందర్ చౌహాన్,రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ షఉకూర్,కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోత్కూరు

పీఆర్టీయూటీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మోత్కూరు ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలోమంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గాదెవెంకటేశ్వర్లు, పసునూరు సుధాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజిడి రవీందర్ రెడ్డి, సూరం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎ.సుధీర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఇ.రాంప్రసాద్, కడారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు వీరవెల్లి ప్రవీణ్ కుమార్, కార్యదర్శులు వెంకటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, అండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్లకు అవగాహన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రంలో మంగళవారం రైతు ఉత్పత్తి దారుల కంపెనీ కార్యాలయంలో ఎఫ్పిఓ డైరెక్టంకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నాబార్డ్ డీడీ ఎం.వినయ్ కుమార్ మాట్లాడుతూ నాబార్డు రైతుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 42 ఎఫ్పిఓ లకు ఆర్థికంగా నాబార్డు సహకారము అందిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతులు కె.సిద్దులు, వి. రవికుమార్, కె. సంపత్ కుమార్, కె.వెంకటేష్ ,జెట్ట బాలనర్సయ్య, ఇక్కి రి శ్రీనివాస్,వి .నర్సయ్య, కె.జహంగీర్, వి. బాలయ్య, వి. రాంనర్సయ్య, వి.సంపత్ కుమార్, డి .రాజు.జి. యాదగిరి పాల్గొన్నారు.

రేంజర్ల రాజేష్ పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

బాసర సరస్వతి అమ్మవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని యాదాద్రి టెంపుల్ జేఏసీచైర్మెన్ రమేష్ బాబు డిమాండ్ చేశారు.మంగళవారం గుట్టలో దేవస్థానం ఉద్యోగులు నల్ల బ్యాడ్జి ధరించినిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మినిస్టర్ సిబ్బంది,అర్చకులు నాలుగో తరగతి సిబ్బంది ,పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఎమ్మెల్యేను కలిసిన సోమిరెడ్డి

నవతెలంగాణ- ఆలేరురూరల్ .

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

వైద్యఅధికారికి సన్మానం

నవతెలంగాణ- అడ్డగూడూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ : ప్రవీణ్ కుమార్ ను మాల మహా వారియర్స్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుల సైదులు ఉప్పల సైదులు, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ జయప్రకాష్, పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గుండాల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టయూ క్యాలెండర్‌ను మంగళవారం మండల విద్యాధికారి వి.శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి శ్రవణ్ కుమార్,హెచ్ఎం ఐ. గిరివర్ధన్,పీఆర్ టీయు మండల అధ్యక్ష,కార్యదర్శులు జంపాల రాజు,గొడుగు బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు అండెం శ్రీనివాస్ రెడ్డి,పురుగుల రాములు, తదితరులు పాల్గొన్నారు.



ఐలయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరురూరల్ .

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి, ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్యను మంగళవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడంతో స్పందించి తొందర్లోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు జాంగిర్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్, నాయకులు నర్సిరెడ్డి ,సిద్ధారెడ్డి, మల్లారెడ్డి ,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసుదేవ రెడ్డిని కలిసిన జహంగీర్

నవతెలంగాణ -ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల శాఖ చైర్మెన్ డాక్టర్ వసుదేవారెడ్డిని జిల్లా వికలాంగుల డైరెక్టర్ బండ జహంగీర్ వారి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఇచ్చే బస్సు పాసును 100% పూర్తిగా ఉచితంగా బస్సులో ప్రయాణం చేసే విధంగా చూడాలని విన్నవించారు.

కుట్టు మిషన్ పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పట్టణానికి చెందిన టైలర్ ఎండి.ఖలీల్‌కు 22 వేల విలువ చేసే జాక్ కుట్టు మిషన్‌ను సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బోట్ల సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీల్, తోట మల్లయ్య ,మల్ రెడ్డి నరసింహారెడ్డి, కమిట్కారి కృష్ణ, పసునూరి వీరేశం, బాంబే రవి, వడ్డేమాన్ కిషన్, బడుగు జాంగిర్, కంతుల శంకర్ ,తునికి దశరథ, పంపర్ లక్ష్మీనారాయణ, ఎండి జైనుద్దీన్, పత్తి రాములు ,సంఘ భూపతి , తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం..?



నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

వివాహిత అదృశ్యం అయినా సంఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణ కేంద్రంలోని కాటమయ్య నగర్ కాలనీ లో బోగా శ్రీనివాస్ దంపతులు నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ భార్య లావణ్య (43)కొంతకాలంగా మానసిక రోగంతో మతిస్థిమితం లేకుండా ఉంటుంది. తరుచుగా ఇంటి నుండి వెళ్ళిపోయి కొద్ది రోజుల తర్వాత తిరిగి వస్తుంది. ఆమెకు హైద్రాబాద్ లోని ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఈ క్రమంలో నవంబర్ 27 న ఇంటి నుండి వెళ్ళిపోయింది. నేటికీ తిరిగి రాకపోవడంతో భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

మన ఊరు- మనబడి పనులను పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ-పాలకవీడు

మండలపరిధిలోని బొత్తలపాలెం, ఎల్లాపురం గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పరిశీలించారు.మన ఊరు మనబడి కార్యక్రమంలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం కింద మండలంలో మొత్తం పది పాఠశాలలు ఉండగా, పనులు పూర్తిగా వస్తున్న ఈ రెండు పాఠశాలల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక సర్పంచులను , ప్రధానోపాధ్యాయులను, పంచాయతీరాజ్ డీఈ, ఏఈ, ఎంఈఓలను సంయుక్తంగా పనులు జరిగిన వివరాలు, బిల్లులు అయిన తీరును ఆరా తీసి స్వయంగా పరిశీలించారు.ఇంకా మిగిలి ఉన్న పెయింటింగ్, ప్రధాన గేట్ల నిర్మాణం మొదలగు వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు.బొత్తలపాలెం ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ కొరతను తీరుస్తామని హామీ ఇచ్చారు.ఓ ప్రయివేట్ టీచర్‌ను సర్దుబాటు చేసి పాఠశాలకు పంపుతున్న గ్రామపంచాయతీని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు భోగాల వీరారెడ్డి, తీగలలక్ష్మమ్మ, వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ వెంకటయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంతప్రకాష్, వడ్డే సైదయ్య, బోగాల వెంకట్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ఆర్లపూడి వీరభద్రం, గోల్కొండ అంజి, రిటైర్డ్ టీచర్ సన్నిధి మట్టయ్య, ఎంపీడీవో వెంకటాచారి, ఎంపీవో దయాకర్, ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సృజనాత్మక విద్యాబోధనతో విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-మోత్కూరు

విద్యార్థులకు ఉపాధ్యాయులు సృజనాత్మకమైన విద్యాబోధన చేసినట్టయితే విద్యార్థుల నుంచి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీలోని అంగడిబజార్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ టీఎల్ఎం (తొలిమెట్టు) మేళాను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మేళాలో వివిధ పాఠశాలల విద్యార్థులు పలు రకాల అంశాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన సందర్శించి విద్యార్థులను, టీచర్లను వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులేఎక్కువగా చదువుతున్నారని, విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని వెలికితీసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి, ఎంఈవో వి.శ్రీధర్, టీఎల్ఎం నోడల్ అధికారి మన్నెఅగ్గిరాములు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు టి.అంజయ్య, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.రవీందర్ రెడ్డి, ఆర్పీ పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి తొలిమెట్టు బోధనోపకరణాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దర్శనాల అంజయ్య హాజరై మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ ఆఫీసరొ కృష్ణవేణి ,మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రహీమున్నీసా , జి పూలమ్మ , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , సి అర్ పి లు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు టౌన్ : పురపాలక సంఘంలో మంగళవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఆవరణలో టిఎల్ఎం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై టిఎల్ఎం సందర్శించి వారిని అభినందించారు. మండలం నుండి 23 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఉపాధ్యాయులు టిఎల్ఎం ని తయారు చేసుకొని తీసుకొచ్చారు. మండల అభివృద్ధి అధికారి జ్ఞానప్రకాష్ హాజరై ఉత్తమ టిఎల్ఎం పాఠశాలకి జ్ఞాపిక, పార్టిసిపేషన్ సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీ రవీందర్ నాయక్ , పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణ , రామచంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

చదివే మనిషికి విజ్ఞానం

నవతెలంగాణ - భువనగిరి.



చదివే మనిషికి జ్ఞానమని ప్రముఖజర్నలిస్టులు సామ మల్లారెడ్డి, కొలుపుల వివేకానందలు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రజా పాఠశాలలో సావిత్రిబాయి 192వవ జయంతిని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళల విద్య కోసంచేసిన మొట్టమొదటి ఉపాధ్యాయులని తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు అయిలపురం ముత్యాలు, హన్మంత్ లు మాట్లాడుతూ చిన్న తనంలో విద్యపై విద్యార్థులకు అసక్తి కల్గటట్లు ఉపాధ్యాయులు చేయ్యలన్నారు ఉపాధ్యాయురాలులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే స్పూర్తితో విద్యా, ఉపాధి కోసం పోరాటం చేయాలి.

మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని భువనగిరి పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు.. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూమహిళా హక్కుల కోసం మహిళకు చదువు ఎంతో ముఖ్యమైనది అని, చట్టసభల్లో మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించాలని, ప్రధానంగా మహిళలకు చదువు జీవితంలో ముఖ్యమని హక్కుల కోసం చదువే ఒక ఆయుధంగా ఉండాలని మహిళలను చైతన్యం చేస్తూ మొట్టమొదటి పంతులమ్మగా పేరు తెచ్చుకున్న గొప్ప నాయకురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నాయకులు సందీప్, వివేక్, తరుణ్, బాలు, ప్రవీణ్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయం లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ, మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటా రామచంద్ర రెడ్డి మంచాల మధు లక్ష్మయ్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు.మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చింతకుంట్ల, సీఏపల్లి మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలలో మండల స్థాయి బోధన బ్యాసనసామగ్రి టీఎల్ఎం మేళాను ప్రారంభించారు.అనంతరం సావిత్రిబాయిఫూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలేను ప్రతి ఒక్క విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని చదువుతూ ముందుకెళ్లాలన్నారు.అనంతరం ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్లను టీఎస్‌యూటీఎఫ్, పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాత్రునాయక్, ఎంపీడీవో బాలరాజురెడ్డి, ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, చిన్నా నాయక్, వెంకట్ రెడ్డి, జార్జి రెడ్డి, ఉపాధ్యాయులు నల్ల నరసింహ, ఎస్ శ్రీనయ్య , దేవకుమార్, ఆంజనేయులు ఆంజనేయులు, మహిళా ఉపాధ్యాయురాలు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గుట్ట హుండీ ఆదాయం 2.12 కోట్లు

కిలో బంగారం,2కిలోల 600 గ్రాములు వెండి

11 దేశాల కరెన్సీ కూడా లభ్యం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి 20 రోజుల హుండీని మంగళవారం లెక్కించారు.ఇందులో నగదుగా రెండు కోట్ల 12 లక్షల 16వేల 700 రూపాయలు ,రాగా కిలో 167 గ్రాముల మిశ్రమ బంగారం ,రెండు కిలోల 600 గ్రాముల మిశ్రమ వేండి లభించాయి దీంతోపాటు 11 దేశాలకు సంబంధించిన కరెన్సీ కూడా హుండీల లో లభ్యమైయ్యాయి.1194 అమెరికా డాలర్లు,140 దిరామ్స్ ,150 ఆస్ట్రేలియా డాలర్లు ,30 ఇంగ్లీష్ పౌండ్స్ ,45 కెనడా డాలర్లు ,10,500 బైసా ఒమాన్ ,45 న్యూజిలాండ్ డాలర్లు ,74 సింగపూర్ డాలర్లు ,69 రింగిట్స్ మలేషియా ,27 సౌదీ రియాల్స్ హుండీలో భక్తుల ద్వారా లాభ్యమైంది.



ఉపసర్పంచ్‌కు సావిత్రిబాయిఫూలే అవార్డు

నవతెలంగాణ-చింతపల్లి

భారత దేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయిఫూలే జయంతి సందర్భంగా బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయిఫూలే మహిళా అవార్డును నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్ యాదవ్‌లకు హైదరాబాద్‌లోని రవీంద్రబారతీలో అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్‌యాదవ్ మాట్లాడుతూ మూడున్నరేండ్ల పాటు గ్రామంలో అభివృద్ధితో పాటు సామాజిక సేవ చేసినందుకు గాను తనకు ఫూలే రాష్ట్రస్థాయి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.ఈ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన మండలప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, కల్లుగీత కార్మికసంఘం జిల్లా నాయకులు అనంతుల పెద్దజంగయ్యగౌడ్ పాల్గొన్నారు..

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

టీఎస్‌యూటీఎఫ్ 2023 సంవత్సరం డైరీ,క్యాలెండర్‌ను ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బి.యాదయ్య,ప్రధాన కార్యదర్శి పి.శేఖర్, ఉపాధ్యక్షులు బి.సుమీల, కె. కోటేశ్వర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతరకు భారీగా నిధుల కేటాయింపు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్టంలో మేడారం తరువాత రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట నియోజకవర్గంలోని దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు ప్రభుత్వం భారీగా నిధులు రిలీజ్ చేసింది.వచ్చే నెల ఫిబ్రవరి 5నుండి నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరవుతుంటారు.ఈ క్రమంలో జాతరను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపించి జాతర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయించారు.ఈ మేరకు ప్రభుత్వం పెద్దగట్టు జాతరలో మౌలిక వసతులు, ఏర్పాట్లకు గాను రూ 5కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.చరిత్రలో ఏనాడూ లేని విధంగా ప్రభుత్వపరంగా పెద్దగట్టు జాతరకు రూ.5 కోట్ల నిధులు కేటాయించేలా చేసిన సిఎం కేసీఆర్,మంత్రి జగదీష్‌రెడ్డి గట్టు ప్రాశస్త్యాన్ని పెంచారని యాదవపెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యాదవ సమాజం మంత్రి జగదీష్‌రెడ్డికి ఎల్లవేళలా రుణ పడి ఉంటుందనీ పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులు యాదవ్ అన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి రామానుజులరెడ్డి మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణను ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను బహూకరించారు. పాలకవర్గం సహ కారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు.గతంలో మాదిరిగానే కౌన్సిలర్లు, ఉద్యోగులు,సిబ్బంది సహకరించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,శివరామ్‌రెడ్డి, ఎండి.గౌసుద్దీన్,ఎస్ఎస్ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఉపాధ్యాయ బోధనోపకరణ సామగ్రి కార్యక్రమం

నవతెలంగాణ-నేరేడుచర్ల

జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల నేరేడుచర్ల లో జరిగిన మండల స్థాయి ఉపాధ్యాయ బోధనోపకరణ సామగ్రి కార్యక్రమంలో (టీఎల్ఎం మేళా) 32 ప్రాథమిక పాఠశాలలు పాల్గొన్నాయి.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి అశోక్ హాజరై పరిశీలించి తగు సూచనలు చేశారు.పాల్గొన్న వారిలో నాలుగు పాఠశాలలు ప్రథమ, ద్వితీయ శ్రేణి బహుమతులు గెలుచుకున్నాయి.లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల సౌజన్యంతో బహుమతులు ప్రదానం చేశారు.బహుమతులు వచ్చిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మండల విద్యాధికారి ఛత్రునాయక్ అభినందించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ నోడల్‌అధికారి సైదానాయక్,పాఠశాల హెచ్ఎంలు ఎల్.శ్రీనివాస్, పరమేశ్వర్, రాఘవరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల అధ్యక్షులు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎంజీఎఫ్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ ఘంటసాలకు ఘనసత్కారం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గ్రామీణ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు కు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో ఘణసత్కారం లభించింది. గానగంధరుడు కీర్తిశేషులు ఘంటసాలశత జయంతి ఉత్సవాల్లో భాగంగా హుజూర్నగర్ స్పందన నాట్య మండలి నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాటలు పోటీల్లో గురు వెంకటేశులకు రాష్ట్రస్తాయి బహుమతి లభించింది.శ్రీ యువ భారతి సంస్కృతి కళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.పాడుతా తీయగా ఫెమ్ సంగీత దర్శకులు డాక్టర్ రాజబాబు,ప్రముఖ సాహితీ వేత్త గుంటి పిచ్చయ్య, చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.హెూప్ స్వేచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్,జేసీ మోహన్‌రావు, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌చే ఘనంగా సన్మానం పొందారు.

ఫణిగిరి బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించిన పీహెచ్‌డీ స్కాలర్

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న బౌద్ధక్షేత్రాన్ని మంగళవారం థాయిలాండ్‌కు చెందిన శిల్ప కలల పరిశోధకురాలు నర్వత్తై సువాత్త ననొమ్ట్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె గుట్ట మీద ఉన్న విహార గదులు స్తూపాలు మ్యూజియాన్ని పరిశీలించి చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. అమరావతిలోని శిల్ప కలల మీద పీహెచ్‌డీ చేస్తూ అందులో భాగంగా ఈ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది గట్టు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో 50 మంది యువకులు చేరిక



నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు అన్నారు.మండలంలోని చందుపట్లకు చెందిన ఆదర్శ యువజన మండలి సభ్యులు 50 మంది యువకులు మంగళవారం సుధీర్‌రావు నివాసంలో పార్టీలో చేరారు.వారందరికీ ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుధీర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు అభివృద్ధి చెందాయని వివరించారు.నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి రాష్ట్రంలో అందరికీ ఉద్యోగాలు కల్పిస్తున్నారని చెప్పారు.గ్రామానికి చెందిన యువకులకు వాలీబాల్, క్రికెట్ కిట్లు త్వరలో అందజేస్తామని వెల్లడించారు.పార్టీలో చేరిన వారిలో శిగ భిక్షపతి, ధర్మపురి రాంబాబు, భరత్, గోపి, బాబు, నవీన్, గుండబోయిన రాజేష్, జటంగి సాయి, హరి, శివ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరస్వామి, సర్పంచ్ బోయిల కృష్ణ, ఉపసర్పంచ్ శివరాత్రి కృష్ణ,దేవాలయ కమిటీ చైర్మెన్ ముద్దా వెంకన్న, పార్టీ నాయకులు శిగ శ్రీను, కోడిరవి, సురేందర్, బొడ్డు వెంకన్న, బయ్యా వెంకన్నయాదవ్, శ్రీశైలం, ముక్కంటి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతి, బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-నూతనకల్

ఉపాధ్యాయుల ఉద్యోగన్నతిని, బదిలీలను వెంటనే చేపట్టాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నేబోయిన సోంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని ఎంఈఓ రాములునాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ మండల అధ్యక్షులు ఎర్రగాని లింగయ్య, కార్యదర్శి ఆర్.శ్రీను,మహిళా జిల్లా కన్వీనర్ జలగం క్రాంతిప్రభ, ఉపాధ్యాయులు బాసిత్, సలహాభేగం, మన్నెమ్మ, బోసుబాబు,జానకిరాములు, లింగస్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బోధన అభ్యాసన సామగ్రితో నాణ్యమైన విద్యను బోధించాలి

నవతెలంగాణ-నూతనకల్

బోధన అభ్యాసన సామగ్రితో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నాణ్యమైన విద్యను ప్రతి ఒక్క ఉపాధ్యాయులు బోధించాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బోధన సామగ్రి మేళా కార్యక్రమాన్ని సందర్శించి మాట్లాడారు.టీఎల్ఎం తయారీలో పోటీ పడ్డట్టుగా బోధనలో కూడా ప్రతి ఒక్కరూ పోటీపడి ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ముండల విద్యాశాఖ అధికారి రాములునాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దామర శ్రీను, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా గాలి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కుసుమారిగూడెం పరిధిలోని మంగళవారం అపూర్వ వికలాంగులు చెవిటి, మూగ మానసిక రెసిడెన్షియల్ పాఠశాలలో సూర్యాపేట పట్టణ వాస్తవ్యులు గాలి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పోతంశెట్టి రాము, కుమ్మరి కుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది విద్యార్థిని విద్యార్థులకు అన్నదానం చేశారు.అనంతరం కేక్ కటింగ్‌తో పాటు గజమాలతో సన్మానించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు.ఈ కార్యక్రమంలో పందిరి మల్లేష్‌గౌడ్, కే సత్యనారాయణ, దుర్గయ్య, ఉపేందర్, మిరియాల కృష్ణమూర్తి, ఉప్పు శ్రీనివాస్, పిట్టల వెంకటేశ్వర్లు గాలి సుధీర్, గాలివంశీ, మల్సూర్, గాలి అభిలాష్, గాలి సాయి, మధుబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జాతాను జయప్రదంచేయాలి

నవతెలంగాణ-మఠంపల్లి

నేడు సీఐటీయూ జాతా నేరెడుచర్లకు వస్తున్న సందర్భంగా యాత్రను జయప్రదం చేయాలని జిల్లాఉపాధ్యక్షుడు శీలం.శ్రీను పిలుపునిచ్చారు.మంగళవారం జాతా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో జిల్లానాయకులు బి.పాండునాయక్, సయ్యద్,రన్‌మియా, గ్రామపంచాయతీ కార్మికులు మైసయ్య, వెంకటేష్‌నాయక్, వెంకటేశ్వర్లు, అశోక్, వీరస్వామి, రాము, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మఠంపల్లి



ఈనెల 6న ఐటీశాఖ మంత్రి కేటీఆర్ హుజూర్నగర్ నియోజకవర్గ పర్యటనను జయప్రదం చేయాలని మండలకేంద్రలో మంగళవారం ఇంటింటిప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎష్ మండలఅధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, మాజీ ఎంపీపీ ముడావత్ కొండానాయక్, నాయకులు ధరావత్ నవీన్‌నాయక్, కొండేటి సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్‌నాయక్, గుండెపంగు సైదా, కాశయ్య, వల్లభదాసు సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 6న మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ హుజూర్‌నగర్ నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు.మంగళవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని చిల్లేపల్లి నుండి భారీ ర్యాలీ నిర్వహించి మంత్రికి ఘనస్వాగతం పలకాలని కోరారు.మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులకు శంకుస్థాపన, హుజూర్‌నగర్‌లో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, వల్లంశెట్ల రమేష్‌బాబు, నాగండ్ల శ్రీధర్, గుర్రం మార్కండేయ, ఇంజమూరి రాములు,కట్టా వెంకటరెడ్డి, సులువ యాదగిరి, బొడ్డుపల్లి సుందరయ్య, బుడిగ చంద్రయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులలో గుణాత్మక విద్యను పెంపొందించాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంపొందించాలని జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్ తెలిపారు.మంగళవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి తొలిమెట్టు భోధనాభ్యాసన సామగ్రి ప్రదర్శనను ప్రారంభించి ఆయన మాట్లాడారు. సులువైన పద్దతిలో భోధిస్తూ విద్యార్థుల లో అభ్యసన సామర్థ్యాలు సాధించాలన్నారు.ఈ సందర్భంగా ఆయన టీఎల్ఎం మేళాను సందర్శించి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన సామగ్రి, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా సెక్టోరియల్ అధికారి దేవరశెట్టి జనార్దన్ మేళాను సందర్శించి మాట్లాడుతూ టీఎల్ఎంతో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించవచ్చన్నారు.అనంతరం ఉత్తమ టీఎల్ఎం తయారు చేసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జూలకంటి సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ గోపాల్‌రావు, మండల్ నోడల్ ఆఫీసర్ జి.కళారాణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్, వెంకటేశ్వర్లు, రీసోర్స్‌పర్సన్లు శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, సైదయ్య, చంద్రారెడ్డి, న్యాయ నిర్ణేతలు డేగల క్రిష్ణ, పబ్బతి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, సీహెచ్.వెంకటేశ్వర్లు, అమ్మాయమ్మ, సుజాత, టి.పరమేష్, గవ్వ అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిఫూలే జయంతి



చిట్యాల



నార్కట్‌పల్లి



మర్రిగూడ



మునుగోడు

నవతెలంగాణ-నల్లగొండ

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్ర హరి రామరాజు మంగళవారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్య నారాయణ , గౌరవ అధ్యక్షులు కంది సూర్యనారాయణ, గౌరవ సలహాదారు నేల పట్ల సత్యనారాయణ, కోశాధికారి నల్ల సోమ మల్లయ్య,సినీయర్ ఉపాధ్యక్షులు కాసోజు విశ్వనాదము, ఉపాధ్యక్షులు నకరికంటి కాశయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో. .

శ్రీమతి సావిత్రిబాయి ఫూలే 192 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని పెద్ద బండలో జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ, ఉపాధ్యక్షులు కంబాల శివ లీల,పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో. .

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గడియారం సెంటర్లో సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసీ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల వెంకటేశం ,జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు ,పర్వతాలు , ఎల్.వి యాదవ్ మిరియాల యాదగిరి ,గుండు వెంకటేశ్వర్లు ,జనార్ధన్ గౌడ్ ,బకరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో ఎంఎస్పీఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు పర్వతాలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రదేశ్ ఎరకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షమయ్య, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగొని జనార్దన్ ,తదితరులు పాల్గొన్నారు.

ఎంజియులో ..

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మహాత్మ గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని ఆర్ట్స్ కళాశాల ముందు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మహాత్మ గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ గోపాల్ రెడ్డి యూనివర్సిటీ ఓఎస్‌డి అల్వాల రవితో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ ఆకుల రవి, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ శ్యామ్, ప్రొఫెసర్ లు మధు, అనిత, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లం మహేష్, ఊదరి యువరాజ్, మల్లేశం, వినీత్, లింగరాజు, పరమేశ్వర్, మనోహర్ పాల్గొన్నారు.

ఎన్జీ కళాశాలలో....

సావిత్రిబాయి పూలే192 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక ఎన్జీ కళాశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్జీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘన శ్యాం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆరోరా కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ ,నాయకులు పుట్ట సంపత్, రేమిడాల ఝాన్సీ, కటేష్ అజయ్, మనీ, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : భారతదేశ మొట్టమొదటి మహిళాఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే అని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కేవీపీఎస్ ,ఐద్వా మండల కమిటీల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు జ్ఞానాన్ని అందించిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, కందుల అనిత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆరూరి సత్తయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, గ్యార మారయ్య ,బోడ శీను, కెవిపియస్ మండల నాయకులు బొడ్డు బాబురావు, ఈసం రాజు, కోనేటి యాదయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏళ్ళ మారయ్య, కడకంచి నరసింహ, జిట్ట స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో చిట్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకురాలు కందుల అనిత, మధుమతి ,పద్మజ ,ఇందిరా శైలజ, వనజ ,తిరుమల తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : ఎంతో మంది మహిళలకు అక్షరాలను నేర్పించి ఆ మహీళల కుటుంబాల్లో వెలుగులు నింపిన దేశమొదటి చదువులతల్లి సావిత్రిబాయిపూలే అని యువజన నాయకుడు సామాజిక వేత్త మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థుల సమక్షంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు యాదయ్య, ఉపాధ్యాయులు మరియు అంజన పల్లి శివసాయి,రాము పాల్గొన్నారు.

మునుగోడు : దేశంలోనే మహిళలకు మొట్టమొదటిసారిగా చదువు ఉండాలని స్వయంగా ఆమె మహిళలకు పాఠాలు నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలేనని ఉజ్వల రూలర్ డెవలప్మెంట్ వ్యవస్థాపకులు బొడ్డు నాగరాజుగౌడ్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాధగొని నరేందర్ గౌడ్, పోలే వెంకటేశ్వర్లు, ఏర్పుల నగేష్,మునగాల శ్రీనివాస్ చారి, శిర్గమళ్ళ హరిబాబు, మునుగోటి సైదులు,ఎండీ సాజిద్ ,ప్రసాద్,దోమనపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూరు : సమాజ నిర్మాణంలో, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన బోధనాభ్యాస సామగ్రి మేళాను ప్రారంభించారు. అనంతరం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తరాల బలరాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మండల విద్యాధికారి నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్



నల్లగొండ

పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండ శంకర్ గౌడ్, ముద్దం విజయ్, భూతుకురి వెంకట్ రెడ్డి, అల్లి అంజన్ కుమార్, యం.డి యూసుఫ్, వంటెపాక సతీష్, చెరుపల్లి సైదులు, పశుపతి, వంటెపాక నక్షత్, గిరి, పందిరి సతీష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే 132వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నవాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, గాలి నరసింహ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, కొప్పు శ్రవణ్, సర్పంచ్ గోసుల భద్రాచలం తదితరులు పాల్గొన్నారు .

మిర్యాలగూడ :అసమానతలు తొలగించిన ఘనత సావిత్రిబాయి పూలేదేనని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్ అన్నారు.సంఘం కార్యాలయంలో మంగళవారం చదువుల తల్లి మాత సావిత్రిబాయిపూలే 192 వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానతులను తొలగించి అసాంఘిక దురాచారాలను రూపుమాపుటకు మహిళా స్వేచ్ఛకు విద్య ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త డా. జాడిరాజు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం నాయకులు మారంశ్రీనివాస్, సాజిద్‌ఖాన్, బీసీ సంఘం నాయకులు అంబటి సోమయ్య, నల్లగంతుల నాగభూషణం, దాసరాజు జయరాజు, ఎస్సీ ఉద్యోగుల సంఘం నాయకులు,సూపరింటెండెంట్ మట్టయ్య, బూర్గు వెంకులు, ఒడిగఆమొస్, కొత్తపల్లి బాబురావు, తాళ్లపల్లి వినయ్, బూరుగు జ్ఞాన ప్రకాష్, అన్నెపాక భిక్షం, అనుముల పూరి భాస్కర్, అంగరాజు స్వర్ణలత, తాళ్లపల్లి సురేష్, నాగటి జోసెఫ్, రువా భాగ్యయ్య తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మిర్యాలగూడ బాలికల స్కూల్‌లో సావిత్రిబాయిఫూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయకార్యదర్శి కోడిరెక్క మల్లయ్య, రాష్ట్ర కమిటీసభ్యురాలు కోడిరెడ్డి రాధిక, జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, దైద జనార్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, నాయకులు పాపారావు,ఏసుబాబు, జగన్, వెంకటేష్, క్రాంతి, రణదీవే, శివకుమార్ పాల్గొన్నారు.

దేవరకొండ :భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయుని, రచయిత్రి ,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయిపూలే జయంతిని బాలిక అక్షరాస్యత దినోత్సవం టీచర్స్‌డేగా ప్రకటించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మల పద్మ డిమాండ్ చేశారు. పట్టణంలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామేశ్వరమ్మ ,లలిత, పద్మ ,సుధా, భాగ్యలక్ష్మి, సుమలత, తదితరులు పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వల్ల మల్ల ఆంజనేయులు, డివిజన్ కన్వీనర్ బాసవాడ శైలజ, బొడ్డుపల్లి అర్జున్, మల్లేష్ ,అంజయ్య, ఆంజనేయులు ,సాయి, చరణ్ ,అనిల్, జ్యోతి, శ్రావణి, మాధవి ,శ్రీలేఖ, పావని ,కావ్య శ్రీ పాల్గొన్నారు.

ఆలిండియా సమతా సైనిక్ దళ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, ఏకుల రాజారావు, బుర్రి వెంకన్న,ఎర్ర ఆంజనేయులు, ఎర్ర కృష్ణ, సైదులు, భాస్కరాచారి, రమేష్ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయిఫూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి రమావత్ రమేష్‌నాయక్, ఎర్రకృష్ణ జాంబవ్, పొట్టిపాక మురళీకృష్ణ, డాక్టర్ రాజారావు, కొండా లలిత ,దయాకర్ శ్రావణ్ ,జాన్, మంగు నాయక్, దత్తు నాయక్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మానవ కోటేష్, రాకేష్ ,ప్రసాద్, అనిల్ ,రవి, పాల్గొన్నారు.

చింతపల్లి: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, సింగిల్ విండో డైరెక్టర్, మండల బీసీ సెల్ నాయకులు అండేకర్ అశోక్ అన్నారు. చింతపల్లి మండలంలోని కురుమేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది పోల విష్ణు, హెచ్ఎం వాణి, ప్రధానోపాధ్యాయులుపాల్గొన్నారు.

నాగార్జునసాగర్: హిల్‌కాలనీలో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సావిత్రిబాయిఫూలే జయంతి నిర్వహించారు.ఆమె చిత్రపటానికి ప్రిన్సిపాల్ రజినికాంత్ పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాలల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దామరచర్ల : మండలకేంద్రంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయిఫూలే జయంతి నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరన్న,ప్రిన్సిపాల్ శ్రీదేవి, వినయ్, అనిత, శిరీష, అనూష తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండలకేంద్రంలో సావిత్రిబాయిఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్,బీఎస్పీ మండల అధ్యక్షులు గిరి నర్సింహ, వడ్డె సైదులు, వడ్డె శంకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నవతెలంగాణ -చిట్యాలటౌన్

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి బోధనాభ్యాసన సామగ్రి మేళ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తరగతి గదిలో పాటలు బోధించడంతోపాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జెడ్ పి టి సి సుంకరి ధనమ్మ యాదగిరి,. ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి ,కౌన్సిలర్ బెల్లి సత్తయ్య , సిలువేరు మౌనిక శేఖర్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, గంటా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





టీయూడబ్ల్యూజే ఐజేయూ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలో మంగళవారం టీడబ్ల్యూజేఐజేయూ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు వడ్లకొండ గంగాధర్,కార్యదర్శిగా భైరబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.టి డబ్ల్యూ జె (ఐజేయు) మండల అధ్యక్షులుగా నిమ్మల వీరస్వామిగౌడ్,ప్రధాన కార్యదర్శిగా కొమ్ము ప్రవీణ్,కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కలారి మహేష్, నిర్మల బాలకృష్ణ, కార్యదర్శిగా గిలకత్తుల కిరణ్,గౌరవాధ్యక్షులుగాకట్కూరి ఉపేందర్,నలమాల మల్లయ్య, గిలకత్తుల శ్రీనివాస్,గౌరవ సలహాదారులు పోరెళ్ళ లక్ష్మయ్య, వంగూరి లింగయ్య, లక్ష్మయ్య, రూపాని విజయ్, గుగులోతు విజయ్, ఉడుగు సుధాకర్ మద్దెల చిన్ని తదితరులు ఎన్నికయ్యారు.



ఖాతాదారులకు సేవలందించడమే సుధాబ్యాంకు లక్ష్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సుధా బ్యాంకు పని చేస్తుందని ఆ బ్యాంకు చైర్మెన్ మీలా మహాదేవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఖాతాదారుల ఆదరాభిమానాలతో బ్యాంకు అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్లు భువనగిరి భాస్కర్, చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపాటి పద్మా మధుసూదన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రకాష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ళ సీతారామయ్య, కోదాడ సంఘం అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ,గంట సత్యనారాయణ, స్వామి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ సీతారామరాజు, మేకల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-సూర్యాపేట

దురాజ్ పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి పెద్దగట్టు మాజీ చైర్మెన్ మద్ది శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల ఫిబ్రవరి 5నుండి నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరవుతుంటారని పేర్కొన్నారు. ఈ క్రమంలో జాతరను వైభవంగా నిర్వహించేందుకు మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ చూపించి జాతర చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా రూ.5కోట్ల నిధులను విడుదల చేయించడం హర్షణీయమని తెలిపారు.ఈ నిధులను దేవాలయ అభివృద్ధికి శాశ్వత నిర్మాణాలకు ఖర్చు చేయాలని సూచించారు.అదేవిధంగా వేలం పాటల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా జాతర నిర్వహణకు ఖర్చు చేయాలని కోరారు.

సత్యమ్మకు సావిత్రిబాయిఫూలే రాష్ట్రస్థాయి అవార్డు

నవతెలంగాణ-దేవరకొండ

సావిత్రిబాయి ఫూలే192వ జయంతి సందర్భంగా దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో విశేషంగా సేవ చేసిన నక్క సత్యమ్మ వెంకటేశ్వర్లు సావిత్రిబాయిఫూలే రాష్ట్ర స్థాయి అవార్డును మంగళవారం రవీంద్రభారతిలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మనీమంజరి, జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్‌గౌడ్, బీసీ కమిషన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, నేతాల వెంకటేష్‌యాదవ్, ఎస్. జనార్ధన్‌రాజు, మాకం శైలజ, నారోజు నర్సింహాచారి పాల్గొన్నారు.



నాయకునితండాలో సీసీరోడ్ల నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండలంలోని నాయకునితండాలో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి సీసీరోడ్ల నిర్మాణపనులను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలలో, మారుమూల గ్రామాలలో అభివృద్ధి పనులు అవుతున్నాయంటే అది కేవలం కేసీఆర్ ప్రభుత్వంలోనే అని కొనియాడారు.ఇవాళ బడుగు బలహీన వర్గాలకు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు స్వయంగా ఎలాంటి పైరవి కార్లు లేకుండానే ప్రజల వద్దకు చేరుతున్నాయని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, వైస్‌ఎంపీపీ దిలీప్‌రెడ్డి, యువజన నాయకులు మేరావత్ మునినాయక్, సర్పంచులు కొండ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్ ఆర్‌కే.అల్లి పెద్దిరాజుయాదవ్, నాగేందర్‌నాయక్, బిచ్చాలు, సక్రునాయక్, బిచ్చునాయక్,నాగునాయక్, లక్పతి, రామారావు, నర్సింహ, రంగా, దగాడ్ బాలు, రంగసాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు.మంగళవారం మిర్యాలగూడ మండలపరిధిలోని గోగువారిగూడెం, వాటర్‌ట్యాంక్ తండా, భగ్యగోప సముద్రంతండా, చిల్లాపురం, కుంటకిందితండా, ఐలా పురం, కుర్యాతండా, లావుడితండా గ్రామాలకు ఎస్‌డీఎఫ్ గ్రాంటు ద్వారా గ్రామానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం మంజూరైన రూ.1.60 కోట్లనిధులతో నూతన సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో డ్రయినేజీ ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అగ్రోస్ డెవలప్ మెంట్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతురెడ్డి, వైస్‌ఎంపీపీ అమరావతిసైదులు, డీఈ వెంకటరమణ, మండల నాయకులు పీసీకే.ప్రసాద్, గడగోజు ఏడుకొండలు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందింపు

నవతెలంగాణ-దేవరకొండ

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని కర్నాటిపల్లి ఎంపీటీసీ, టీ పీసీసీ సభ్యులు నేనావతి కిషన్‌నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకుడు స్వర్గీయ కూర కోర రమేష్‌నాయక్ స్మారక నియోజకవర్గం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రమేష్‌నాయక్ పేరుమీద క్రీడలు ఏర్పాటు చేసిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనంపల్లి ఎంపీటీసీ కోర్ర గౌతమి రామ్‌సింగ్‌నాయక్, మైనంపల్లి సర్పంచ్ దీప్లానాయక్, మర్రిచెట్టుతండా సర్పంచ్ శ్రీను నాయక్ ,ఉపసర్పంచులు వెంకటయ్య, చిన్ననాయక్,సీతయ్యానాయక్, పాండునాయక్, నాగరాజు, మల్లేష్, మనోహర్, విజయ, చిన్న, సుమన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-చింతపల్లి

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ప్రశాంత పురితండా సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ అన్నారు.మంగళవారం ప్రశాంత్‌పురితండాలో సీసీరోడ్ల పనులలో భాగంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు ఏర్పాటుకై దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్‌ను కోరగా గ్రామాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకొని తక్షణమే ప్రశాంతపురితండాలో సీసీ రోడ్ల ఏర్పాటుకై తక్షణమే నిధులను మంజూరు చేయించారన్నారు.ఈసందర్భంగా సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు కేతావత్ జగన్‌నాయక్, బాణావత్ రవి, బాణావత్ లాలు, బాణావత్ మల్లేష్, శ్రీను, లక్ష్మణ్, రమావత్ శ్రీనుపాల్గొన్నారు.

రైతులకు రూ.లక్ష రుణమాఫీని వెంటనే చేయాలి

మిర్యాలగూడరూరల్ :ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు వడ్డీతో సహా లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే చేయాలని నల్లగొండ జిల్లా అధ్యక్షులు చలమల సీతారాంరెడ్డి అన్నారు.మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భాషాబోయిన అంతయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాంవెంకన్న, కిసాన్ మోర్చా మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ అలుగుబెల్లి రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల టౌన్

పట్టణ కేంద్రంలోమంగళవారం స్థానిక ముప్పమల్లారెడ్డి ఫంక్షన్ హాల్. టీఎల్ ఎం మేళా మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు సుంకర బిక్షం గౌడ్ ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నరసింగరావు చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాదం బిక్షపతి ప్రధాన కార్యదర్శి రేపల్లె శరత్, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలో యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంగళవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆ సంఘంజిల్లా కోశాధికారి శేఖర్ రెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ భాను ప్రకాష్ కే వెంకన్న కోశాధికారి నర్రా రవీందర్ రెడ్డి నార్కట్ పల్లి ఎంపిటిసి ముత్తయ్య ఉపాధ్యక్షులు జి ఆదినారాయణ ఎస్ పద్మ కార్యదర్శులు కార్యదర్శులు ఎం సురేష్ ఎం నాగబాబు పురుషోత్తం , వెంకటేశ్వర్లు , జి శోభ, ఎల్లారెడ్డిగూడెం ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల ప్రీమియర్ లీగ్ సీజన్ -2 క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మూడు మండలాలకు చిట్యాల, నార్కట్ పల్లి రామన్నపేటకి సంబంధించిన ఆటగాళ్ల,యువత బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ



న్యాయవాదుల పని దినాలు, సెలవు దినాలు తెలియజేసే న్యాయవాదుల ఫ్యాక్ట్ క్యాలండర్ ను తీర్చిదిద్దినట్లు ఆలిండి యా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కారి వర్గ అనంతుల చంకరయ్య అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో క్యాలెండర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంద యాదయ్య, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు బ్రహ్మాచారి, భీమర్జున్ రెడ్డి, బాలయ్య, ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గోత్రనామాలతో క్యాలెండర్ తయారీ అద్భుతం

●సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడావత్ శరత్‌నాయక్

నవతెలంగాణ-దామరచర్ల

ఆధునిక సాంకేతికతతో గోత్రనామాలపై నేటి బంజారా యువకులకు అవగాహన లేదని, అలాంటి సందర్భంలో గోత్రనామాలను గుర్తించి బంజారా అఫీషియల్ పేరుతో ప్రత్యేకంగా క్యాలెండర్‌ను తయారుచేసి ఉద్యోగులకు అందించడం అద్భుతమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడావత్ శరత్‌నాయక్ అన్నారు.తన సొంత గ్రామమైన దామరచర్ల మండలం పార్థునాయక్‌తండాలో బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బంజారా అఫీషియల్ పేరుతో ప్రచురించబడిన 2023 క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు.బంజారా పండుగలు, బంజారా సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా క్యాలెండర్ తయారు చేయబడిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆడావత్ మహేందర్‌నాయక్, జైత్రం నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, జితేందర్‌నాయక్,ఆనంద్‌నాయక్, జామ్లానాయక్, సైదానాయక్, మురళీ, మక్లానాయక్, భీమ్లానాయక్, బాబుసింగ్ పాల్గొన్నారు.

దశరథ్‌నాయక్‌కు సన్మానం :ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్‌ను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడవత్ శరత్‌నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వాటి పరిష్కారాన్ని కృషి చేయడం అభినందనీయమన్నారు.సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల పక్షాన నిలబడుతున్నారన్నారు.

